ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 18, ఆగస్టు 2026 16 పేజీలు





# సీతారామ విధ్వంసంపై.. సీఎం సీరియస్



- రాజీవ్ లింక్ కెనాల్ నాణ్యత నిగ్గు తేల్చాలని ఆదేశం
- డ్యాం సేఫ్టీ షరతులు అనుసరించాలని మొన్ననే చెప్పారు
- ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఇరిగేషన్
- అధికారుల సాకులు హాస్యాస్పదమంటూ విమర్శలు
- గోదావరి నుంచి నీరు లిఫ్ట్ చేసేంది ఒక పంపు మాత్రమే
- దాని సామర్థ్యం 1589 క్యుసెక్కులు
- మరి కాలువలో 1700 ఎక్కడినుంచి వచ్చాయి
- లోడెక్కువైతే కెనాల్స్ ఇలా కొట్టుకుపోతాయా
- ఈ వాదన చట్టం ముందు నిలబడుతుందా
- కాంట్రాక్టర్లే ఇంజనీర్ల కొంపముంచారా
- అప్రదిష్టపాలవుతున్న నీటిపారుదల విభాగం
- త్వరలో జాతీయ ఎస్‌టి కమీషన్ పరిశీలన

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ రాజీవ్ లింక్ కెనాల్లో అనేక చోట్ల సైడ్ కాంక్రీట్ లెయింగ్ కొట్టుకుపోయి స్ట్రక్చర్స్ విధ్వంస ఉదంతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా సీరియస్‌గా ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. గరిష్ఠంగా ఈ పోర్షన్‌కోసం రూ.70 కోట్ల నిధులను వెచ్చించిన విషయం తెలిసిందే. అసలు ఇందులో ఏం జరిగిందో తక్షణం నిపుణుల కమిటీతో ఖచ్చితమైన అధ్యయనం జరిపి.,ఆ నివేదికను సమర్పించాలని., బాధ్యులపై చర్యలు తీసుకోవాలని., పాడయిన చోట్ల మరమ్మతులు చేపట్టాలని.,ఆయన అదేశించినట్లు తెలుస్తున్నది. పైగా ఇక్కడే మరొక ఆసక్తికర సందర్భం యాధృఛ్ఛికంగా తారసపడింది కూడా. అదేమంటే ఈనెల 12 న సిఎం రేవంత్‌రెడ్డి ఆన్‌గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పురోగతిమీద హైద్రాబాద్‌లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఇందులో రేవంత్ మాట్లాడుతూ "జాతీయ డ్యాం సేఫ్టీ నిపుణుల







# సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల




- మూడో నుంచి నాలుగో పంప్‌హౌస్ మధ్య 532 ఎకరాల భూ సేకరణకు నిధులు
- ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు గోదావరి జలాలు
- పనులు వేగవంతం చేయాలని
- మంత్రి తుమ్మల ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కు తుమ్మల ధన్యవాదాలు

# ముసాయిదా ఓటరు జాబితా విడుదల



- క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం...
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఖమ్మం జిల్లాలో 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
- 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు
- ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

సోమవారం ముసా యిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు.

# ఆధునిక సాంకేతికతతో పోలీసు సేవలు మరింత వేగవంతం

- సీసీటీఎన్ఎస్ 2.0, నాట్‌గ్రిడ్, గాండీవ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలి
- ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మిక తనిఖీ

ఇల్లందు, ప్రభాతవార్త:



# సాగర్ ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడాలి: మంత్రి తుమ్మల

**ప్రాజెక్టులోకి వస్తున్న నీటిని జాగ్రత్తగా వినియోగిస్తూ రైతులకు సకాలంలో సాగునీరు అందించాలి....**

**కాలువలు, కెనాల్‌లను నిరంతరం పరిశీలిస్తూ నీటి వృథాను అరికట్టాలి....**

**జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు......**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సమస్యను గత వారం ముఖ్యమంత్రి శ ఎ. రేవంత్ రెడ్డి..దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గదృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు అందించేందుకు వారు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసే ప్రక్రియను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15వ తేదీన అశ్వాపురం మండలం బిజ్జి కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ కు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కింద ఉన్న ప్రధాన చెరువులకు నీరు చేరుతున్నాయని మంత్రి తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సక్రమంగా, సకాలంలో అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలు, కెనాల్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడైనా గండ్లు, లీకేజీలు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రవాహంలో ఎలాంటి అంతరాయం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి వస్తున్న జలాలను అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు నీరు అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటి విడుదలను చేపట్టాలని, ఒక ప్రాంతానికి అధికంగా నీరు వెళ్లి మరో ప్రాంతంలోని రైతులకు నీటి కొరత ఏర్పడకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రైతులు కూడా నీటిని పొదుపుగా, అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. కాలువలకు గండ్లు పడటం, నీటి ప్రవాహంలో అంతరాయం ఏర్పడటం లేదా ఇతర సమస్యలు కనిపించిన వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అందుబాటులో ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణంలోని పంటలను కాపాడుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతులు వేసిన పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించి రైతులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా అధికారులు పనిచేయాలని అన్నారు. సాగర్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు తక్షణం స్పందించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి ఖమ్మం జిల్లా ప్రజలు, రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్దీపన" పుస్తకాలతో ఎంతో మేలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 17)**
దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో ప్రచురించిన ఉద్దీపన పుస్తకాలను కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా దుర్గమ్మ చేతులమీదుగా ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు సోమవారం పంపిణీ చేశారు అలాగే పుస్తకాలను బద్రపరుచుటకు బ్యాగులను ఒక్కొక్క విద్యార్థికి రెండు రకాల బూట్లను పాఠశాల ఉపాధ్యాయులు ఆద్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పూనెం నర్సింహారావు మాట్లాడుతూ ఉద్దీపన పుస్తకాలు గత సంవత్సరం పై తరగతులకు బోధించడం వలన ఏకలవ్య పాఠశాలలో 29 మంది విద్యార్థులు ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తీర్ణులై సీట్లు సాధించారని ఉద్దీపన పుస్తకాల వల్ల ప్రాథమిక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసోడి లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ యొక్క ఉద్దీపన దీపికలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయని వివరించారు ఈయొక్క కార్యక్రమంలో ఏజెన్సీ పటేల్ పరిషత్ అధ్యక్షులు రేసు ఆదినారాయణ మూర్తి మాజీ ఉపసర్పంచ్ రామచంద్రయ్య ఉపాద్యాయులు పాయం బాబూరావు సాంబశివరావు ఉపాద్యాయులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయొద్దు

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్‌లో నిరస అధికారులకు వినతిపత్రం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయకుండా నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బూర్గంపహాడ్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూ, పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తాసిల్దార్ ,ఎంపీడీవో కార్యాలయాల్లో తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక



సహాయం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయరాదని అన్నారు. ఇప్పటికే పథకాల కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే చెక్కులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల మహిళా నాయకులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు ఆదేశాలతో గిరిజన మహిళకు న్యాయం

**ఏళ్ల తరబడి కొనసాగిన భూ వివాదానికి తెర**

**కోర్టు ఆదేశాలతో 3 ఎకరాల భూమి స్వాధీనం**

**తహసిల్దార్, సీఐ ఆధ్వర్యంలో హద్దులు నిర్ణయించి అప్పగింత**

**కారేపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదానికి కోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు తెరపడింది. కోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, సర్వే శాఖల అధికారులు చర్యలు చేపట్టి గిరిజన మహిళకు మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేశారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 548/37/5/4లో ఉన్న భూమిని గిరిజన మహిళ బానోతు లక్షి ్మకి అధికారులు హద్దులు నిర్ణయించి అప్పగించారు. కోర్టు ఆదేశాల అమలుకోర్టు ఆదేశాల మేరకు తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకున్నారు. సర్వే శాఖ సిబ్బందితో కలిసి వివాదాస్పద భూమిని పరిశీలించి, అధికారికంగా సర్వే నిర్వహించారు. అనంతరం భూమి హద్దులను గుర్తించి, వాటిని పాతి మూడు ఎకరాల భూమిని బానోతు లక్షి ్మకి స్వాధీనం చేశారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తుభూ స్వాధీనం ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, పరిస్థితిని పర్యవేక్షి ంచారు. రెవెన్యూ, పోలీస్, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడంతో భూమి అప్పగింత ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. ఏళ్ల నాటి వివాదానికి ముగింపు ఉసిరికాయలపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 548/37/5/4లోని భూమిపై చాలాకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడమే తమ బాధ్యతగా అధికారులు పేర్కొన్నారు. అధికారులకు కృతజ్ఞతలుతమకు భూమి స్వాధీనం కావడంతో బానోతు లక్షి ్మ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నాళ్లుగా కొనసాగుతున్న భూ సమస్యకు కోర్టు ఆదేశాలతో పరిష్కారం లభించడంతో గ్రామంలో సంతృప్తి వ్యక్తమైంది.

## నేడు దిశా కమిటీ సర్వసభ్య సమావేశం

**ఐడీఓసీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం**

**సమగ్ర నివేదికలతో అధికారులు హాజరు కావాలి: కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



మంగళవారం (18వ తేదీ) మధ్యాహ్నం 3 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో దిశా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘు రామరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి దిశా కమిటీ కో చైర్మన్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జడ్పీ చైర్మన్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా కార్యక్రమాల అమలు తీరు, పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన సమగ్ర నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు రెండు ఏండ్ల జైలు శిక్ష..

## .10 వేలు జరిమానాప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినంధించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

గంజాయి కేసులో ఇద్దరు నిందుతులకు ఒక్కొక్కరికి రెండు ఏండ్ల జైలు శిక్ష..10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ..మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డా.పుల్లాభట్ల పొగడ కృష్ణ అర్జున్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కధనం ప్రకారం... 2024 ఫిబ్రవరి 24 ఖమ్మం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన దుగ్గిరాల సూర్య నారాయణ అనే వ్యక్తిని తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతుడిని అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం మరో మిత్రుడైన గంటేల నరేష్ అనే వ్యక్తి తో కలిసి ఒరిస్సా నుండి 5 కేజీల గంజాయి తీసుకొచ్చి చేరో 2.5 కేజీల గంజాయి తీసుకోని ఖమ్మం నగరం అధిక ధరలకు గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణ వెల్లడించారు.నిందితుల నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విదిశీ, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. నిందితులు : ఠి1..దుగ్గిరాల సూర్య నారాయణ వయస్సు 33 సం,, ఆటో డ్రైవర్, చెరువు బజార్, ఖమ్మం. ఠి2 గంటేల నరేష్ 32 సం,, మాల, పెయింటింగ్ వర్క్ విళీగి రోడ్, ఖమ్మం అర్బన్ మండలం. ఖమ్మంప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్,ప్రస్తుత ఇన్స్పెక్టర్ కరుణాకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ , కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ళీ।)) హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీసు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పై కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోవాలి





ి కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మం డల నాయకులు సామ మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాస్, కాట్రాల రాంబాబు ,వడియాల కృష్ణారెడ్డి, మూ డ్ కృష్ణ ప్రసాద్,బోడేపూడి బుజ్జిబాబు లు న్నారు. పార్టీ శ్రేణులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడ ీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన నిర్వహించి తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు , ఎంపీడీవో ధరావత్ సోంలా ల్ లకు మెమోరాండంను అందజేశారు. హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు పన్నాగం పన్నుతుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష రూపాయలతో పాటు ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తానన్న హామీ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అది కాకుండా ఇప్పుడు పూర్తిగా కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎత్తివేసే విధంగా పావులు కదుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల ఆడబిడ్డలకు లబ్ధి చేకూరిందని కానీ ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తానన్న హామీ ఇచ్చి మీరు పూర్తిగా అసలు కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎత్తివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. రాబోయే కాలంలో కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పి తీరుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పడిగ నాగమణి, మాలోత్ కిషన్, జాటోత్ జాయ్ లూసీ, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, మన్నెం వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,షేక్ నాగులు మీరా ,కొనకంచి శంకర్ రావు,ముత్యబోయిన రామ్మూర్తి,ఆదూరి ప్రసాద్,చిప్పలపల్లి శ్రీనివాసరావు,మంచాల వెంకన్న,తాటిపల్లి నరసింహారావు, మంద రాజు,పాలెం మధు,బానోత్ రవి,లాకావత్ బీమా, బత్తుల పుల్లయ్య, గోపి, జల్లి రాములు,రాయల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా

## అటవీ శాఖ అధికారి భార్యకు ఉద్యోగవకాశం ఇంటి స్థలం మంజూరు





కారేపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త

ఇటీవల విద్యుత్ గురై మృతి అటవీ శాఖకు చెందిన బానోత్ నవీన్ కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర అటవీ శాఖ అధికారి వినయ్ కుమార్ పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు.భద్రాద్రి కొత్తగూడెంజిల్లాబూర్గంపాడు మండలం చెరువుసింగారం బీట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న నవీన్ గుర్తుతెలియని వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగలడంతో మృతిచెందిన విషయం విధితమే. బాధిత కుటుంబానికి భరోసా కల్పించే క్రమంలో సోమవారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ అటవీ సంరక్షణ అధికారి ( పీసీసీఎఫ్) వినయ్ కుమార్ సింగరేణి మండలం వెంకటయ్య తండా గ్రామానికి సోమవారం విచ్చేసి మృతి చెందిన వినయ్ భార్య తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ కుటుంబంలో ఒక వ్యక్తిని కోల్పోయామని ఇది చాలా దురదృష్టకరమైన సంఘటనని అన్నారు.జరిగిన సంఘటన అటవీ శాఖకు తీరని నష్టం జరిగిందని6 కుటుంబాన్ని అన్ని రకాలుగా అటవీ శాఖ ఆదుకుంటుందన్నారు. మృతి చెందిన నవీన్ భార్యకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని పిల్లలకు విద్య వైద్య సౌకర్యాలు కల్పించడంతోపాటు ప్రభుత్వం ద్వారా రావలసిన పరిహారం పూర్తిగా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీశాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులను ఫాస్ట్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ వినయ్ కుమార్సీ సీఎఫ్ భీమా నాయక్డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ ఎఫ్ డి ఓ భవాని శంకర్కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు రాజేందర్ అడప పుల్లారావు వాంకుడోత్ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు



తల్లాడ ఆగస్టు 17 ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయతీ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు మిషన్ భగీరథ పైప్లైన్లు నిత్యం మరమ్మతుల గురవుతున్నాయని వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని తల్లాడ సర్పంచ్ వినతిపత్రం సమర్పించగా అన్నారుగూడెం లో ఏఈఓ పోస్టులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు ప్రజావాణిలో దరఖాస్తు చేశారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు తమకు పక్కా గృహాలు మంజూరు చేయాలని వినతి పత్రాలు సమర్పించగా విచారించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని బాధితులకు అధికారులు హామీ ఇచ్చారు




# వర్షాలు కురవాలని గ్రామదేవతలకు పూజలు



తల్లాడ ఆగస్టు 17 ప్రభాతవార్త



వర్షాలు కురవాలని తల్లాడలో మతాలకతీతంగా నాయకులు వ్యాపారులు రైతులు మహిళలు గ్రామంలోని దేవతలకు క్షీరాభిషేకం పాలాభిషేకాలు నిర్వహించారు సోమవారం తల్లాడ లో వనదేవతలతో పాటు పీర్ల దర్గా వద్ద మతాలకతీతంగా వర్షాల కోసం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు నిత్యం వ్యాపారం చేసే నంబూరు మోహన్ రావు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాజీ వి డి సి కమిటీ చైర్మన్ దగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వర్లు పూజల్లో లీనమై స్వతహాగా డాన్స్ వేసి ప్రజల్ని రంజింప చేశారు ఏది ఏమైనా వర్షాల కోసం ప్రజలు తమ వంతు కర్తవ్యం గ్రామదేవతలకు పూజలు నిర్వహించే కార్యక్రమంలో మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని పురుషులతో సమానంగా భక్తి కార్యక్రమాలను పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు దాదాపు మూడు నాలుగు కిలోమీటర్లు ర్యాలీలో పాల్గొని దేవతలకు పూజలు నిర్వహించడం మండలంలో ఇదే తొలిసారి కావడం విశేషం ఈ కార్యక్రమంలో పసుమర్తి భద్రయ్య కీసర వెంకటరెడ్డి దగ్గుల బద్రారెడ్డి రెడ్డెం వీర మోహన్ రెడ్డి కామినేని రామయ్య వేమిశెట్టి నాగన్న షేక్ యూసుఫ్ మొక్క బసవయ్య రాజశేఖర్ రెడ్డి పాల్గొనగా అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు

# అన్నారుగూడెం అంగన్ వాడి సెంటర్ లో సీమంతాలు

తల్లాడ ఆగస్ట్ 17 ప్రభాతవా ర్త



తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సోమవారం సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన వేడుకల కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 7వ అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), ఏసిడిపిఓ పద్మ హాజరయ్యారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భద్రమ్మ, ఏఎన్ఎం విజయలక్ష్మి, రాంబాయి, అంగన్వాడి టీచర్ కోపేల మీనాకుమారి, ఆయా ఇన్నార్ష, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన దర్బార్‌లో అర్జీలకు సత్వర పరిష్కారం

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**అందించాలి: ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త:

గిరిజన దర్బార్‌లో గిరిజనులు సమర్పించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల సమస్యలను పీవో స్వయంగా స్వీకరించారు.భూ సమస్యలు.. పోడు పట్టాలు..భూములు, పోడు పట్టాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై గిరిజనులు అర్జీలు అందజేశారు.జాప్యానికి చెక్ పెట్టాలిప్రతి దరఖాస్తును సంబంధిత శాఖకు



వెంటనే పంపించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని రాహుల్ సూచించారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు సకాలంలోఅర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణతో పరిష్కారం చూపాలని సూచించారు. అధికారుల సమన్వయంతో పరిష్కారంవివిధ శాఖల మధ్య సమన్వయంతో గిరిజనుల సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చన్నారు. దర్బార్‌లో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. గిరిజనులు అవసరమైన ఆధార పత్రాలతో దరఖాస్తు చేస్తే పరిష్కారం మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. గిరిజనులకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే లక్ష్యమన్నారు. ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ చందన, ఏడీఎంహెచ్‌వో సైదులు, ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ తదితర అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 17)



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కె రేకులపల్లి వన్ హెచ్‌ఎం సావిత్రి పెద్ద నల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం సమ్మక్కలు అన్నారు మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలోని ఉన్న పాఠశాలలో విద్యార్థులకు ఐటీడీఏ అందించిన ఉద్దీపన పుస్తకాలు బ్యాగులను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి



క్రమశిక్షణతో విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అనేక సదుపాయాలను పాఠశాల విద్యార్థులకు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పూసం విటల్ బాబు హెడ్మాస్టర్ మదర్ నాయక్ వెంకటేశ్వర్లు భద్రాచలం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కణితి సమ్మయ్య కనుబుద్ది దేవా వార్డ్ మెంబర్ మట్ట లింగమూర్తి మడకం వెంకన్న కనితి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో నాగసంతోష్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయం

భద్రాచలం, ఆగస్టు 17(ప్రభాతవార్త):

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భద్రాచలం ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఇరువా నాగసంతోష్ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అండగా నిలిచారు. వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఎమ్మెల్యే ఎల్‌ఓసీ ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుపై తక్షణ స్పందన

**బోరింగ్ మరమ్మతులు పూర్తి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదుపై బూర్గంపహాడ్ ఎంపీడీవో జమలారెడ్డి తక్షణమే స్పందించి బోరింగ్ మరమ్మతులు పూర్తి చేయించారు. బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని 8 వార్డులో బోరింగ్ పనిచేయక తాగునీటి కోసం స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వార్డు సభ్యులు గౌతమి, కాంగ్రెస్ నాయకుడు చిప్పా రాజు ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తాగునీరు ప్రజలకు అత్యవసరమైన అంశం కావడంతో ఫిర్యాదుపై స్పందించిన ఎంపీడీవో సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి బోరింగ్‌ను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు, సిబ్బంది బోరింగ్‌ను పరిశీలించి లోపాలను గుర్తించి అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు.మరమ్మతుల అనంతరం బోరింగ్ తిరిగి అందుబాటులోకి రావడంతో స్థానికుల తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపిన వార్డు సభ్యులు గౌతమి, కాంగ్రెస్ నాయకుడు చిప్పా రాజుతో పాటు ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన ఎంపీడీవో జమలారెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాతృభూమి స్మార్ట్ క్లాస్‌రూమ్స్ ప్రారంభం

భద్రాచలం, ప్రభాతవార్త:

కునవరం రోడ్డులోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన మాతృభూమి స్మార్ట్ క్లాస్‌రూమ్స్, బృందావనం గోశాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్ఆర్ఐ పట్టణ ప్రముఖుల సహకారంతో శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని, వాటిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త ఆగష్టు 17:

భద్రాచలం సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిత్య కళ్యాణం ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనులు అతి వేగంగా జరుగుతున్నప్పటికీ మిథిలా స్టేడియంలో స్వామివారికి నిత్య కల్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదలు తీసుకొని సీత సమేత లక్ష్మణ స్వామి వారిని దర్శించుకున్నారు. అనేకమంది దంపతు లు భక్తులు పాల్గొని ఈ ఘట్టాన్ని అద్యంత రహితంగా వీక్షించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు కల్యాణ లడ్డూలు మరియు అక్షంతలు ఇచ్చి ఆశీర్వచనంతో కళ్యాణక్రతువును పూర్తిచేసారు.

## రైతు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి



భద్రాచలం ప్రభాతవార్త:

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి కచ్చల రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎంపీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఎంఎస్‌పీ అమలు చేసి, ప్రభుత్వ సంస్థల ద్వారా పంటల కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారికి అండగా నిలవాలని కోరారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల కోసం వివిధ రైతు, ప్రజా సంఘాలు ఐక్యంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకుని వ్యవసాయ కార్మికులను రక్షించాలని డిమాండ్ చేశారు.రైతులు, రైతు కూలీల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించాలని, వారి హక్కులను పరిరక్షించేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా జాతీయస్థాయిలో రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు నిరంతరం పోరాడతాయని స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రైతు సంఘాల నాయకులు అందించిన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి కూడా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బొల్లి సత్యనారాయణ, బీటీజీ తిలక్, సాయి అన్న, మీడియం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్షిప్స్ విద్యార్థులకు ఇస్తున్న దానం కాదు

**పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు**

**కాంపాటి పృథ్వీ**

**కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను**

**కూడా బేఖాతరు చేస్తుంది**

**భట్టి,తుమ్మల క్యాంపు**

**కార్యాలయాలను**

**ముట్టడించిన విద్యార్థులు**




ఖమ్మం ఆగస్టు 17, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా నేటికీ ప్రజా పాలన అంటూ ఉదరగొట్టడమే తప్ప విద్యార్థులకు ఇచ్చే రియంబర్స్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాల ముందు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని పోలీసులు విచ్ఛిన్నం చేసి నిరసన చేపట్టిన విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రుల క్యాంపు కార్యాలయం ముందు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. స్కాలర్షిప్స్ ఉద్యమానికి నాయకత్వం వహించిన పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ తో పాటు పలువురు విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్కాలర్షిప్స్ అంటే పాలక ప్రభుత్వాలు కేవలం ఒక సంక్షేమ పథకంలా చూస్తూ నిరక్ష్యం చేస్తున్నరు తప్ప అదొక సామాజిక సమస్యగా, సామాజిక బాధ్యతగా చూడడం లేదని అన్నారు. పాలక ప్రభుత్వాలు రేయంబర్స్మెంట్ విషయంలో ఆలస్యం చేయడం కారణంగా విద్యార్థులు పరీక్ష ఫీజులు, పుస్తకాల ఫీజులు,ప్రయాణ కర్చులు,హాస్టల్ ఫీజులు, ల్యాబ్ ఇతర సౌకర్యాల ఖర్చులు కట్టలేని పరిస్థితి ఏర్పడే ఒత్తిడి గురై ఇంజనీరింగ్,మెడికల్, ఫార్మసీ,డిగ్రీ,ఇంటర్ విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతూ పై చదువులకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్షిప్స్ వేయడంలో ఆలస్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా ప్రభుత్వ విధానం ఉందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం మూలంగా విద్యాసంస్థలు రోడ్డెక్కి బందులు పాటించినా, విద్యార్థులు మంత్రుల ఇండ్లు ముట్టడించిన ప్రభుత్వాలు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి కోర్టులు సైతం చొరవ చేసుకొని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాల్సిందే అని ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం సోయి లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం, పి డి యస్ యూ ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల నాయకులు సురేష్, హరిచంద్ర ప్రసాద్, రఘు, రామ్ చరణ్, మురళి నాయకులు మనోజ్, సుశాంత్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులు త్వరిత గతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

కలెక్టరేట్ (ప్రభాతవార్త) ఆగస్టు 17



ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, ఈ. శ్రీనివాసరెడ్డిల తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతని పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం ఓబుల రావు బంజర గ్రామానికి చెందిన భూక్య మురళి తాను శారీరకంగా దివ్యాంగుడునని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖల అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ప్రాతి పదిన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వేనెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దు ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని 1950 మ్యాప్ ప్రకారం న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తాసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్ష రైనా, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏ ఓ కే. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మూకమామిడి శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ములకలపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలం మూకమామిడి శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ దాడిలో రూ. 40 వేల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించడంతో పేకాటరాయుళ్లలో ఆందోళన నెలకొంది. ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం

**మాజీ మంత్రి పువ్వాడ ఫైర్ సంక్షేమ**

**పథకాల నిర్వీర్యానికి కాంగ్రెస్ కుట్రలు**

ఖమ్మం అర్బన్,ఆగస్టు17(ప్రభాత వార్త )




సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు."ఆడబిడ్డ భారం కాదు.. భరోసా" అనే భావనకు గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూపం ఇచ్చిందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పువ్వాడ హెచ్చరించారు.కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## అజ్ఞానాన్ని పారద్రోలే ఏకైక ఆయుధం విద్య

**పద్మశ్రీ మహాసహస్ర**

**అవధాని గరికపాటి**

**యస్.బి.ఐ.టి లో ఆకట్టుకున్న**

**ఓరియంటేషన్ ప్రోగ్రాం**

**ఆలోచింపచేసిన గరికపాటి**

**సలహాలు సూచనలు**




ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 17, ప్రభాత వార్త:

గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. సోమవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్.బి.ఐ.టి. లో ఉన్నత మైన విద్యా ప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని, కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యు.జి.సి అటానమస్ హోదా దీనికి నిదర్శనం అని, ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 శాతం అడ్మిషన్‌లు కలిగిన కళాశాలగా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై భాద్యతను పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేందేందుకు తాము సాయశక్తుల కృషి చేస్తామని వెల్లడించారు. మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్‌షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి విశ్లేషించారు. విలువలతో కలిగిన విద్యనందించటంలో తమ కళాశాల అహర్నిసలు కృషి చేస్తుందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో ధృడ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, హెచ్.ఒ.డిలు, కె. అమిత్ భిందాజ్, టి. చరణ్ సింగ్, కె. స్ఫూర్తి, యమ్. సుప్రియ మీనన్, యమ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




## డప్పు కొట్టే మాదిగలను అన్నివిధాలుగా అడ్డుకోవాలి

### నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన టీఎంఆర్పీఎస్ నేతలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:



డప్పు కొడుతూ సంప్రదాయ కళను కొనసాగిస్తు జీవనాధారంగా చేసుకున్న మాదిగలకు నెలకు రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి పలు డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డప్పు కొట్టే మాదిగ కళాకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ అందించాలని, మాదిగ దండోరా ఉద్యమకారులకు 200 గజాల చొప్పున స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే అర్హులైన దళితులకు 'అంబేద్కర్ అభయహస్తం' పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు జీడి శ్రీనివాస మాదిగ (జె. శ్రీను), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ, టిఎంవైఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మెర అశోక్ మాదిగతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు 'ఉద్దీపకం3' పుస్తకం దిక్సూచి

లక్ష్మీ ్మదేవిపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మండలంలోని టీడబ్ల్యూ యూపీఎస్ పృథ్వీరాజ్ నగర్ (ఎదురుగడ్డ) పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి. అనసూయ అధ్యక్షతన 'ఉద్దీపకం3 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదురుగడ్డ గ్రామ సర్పంచ్ భట్టు అరుణ్, ఉప సర్పంచ్ భుక్యా జయ ముఖ్య అతిథులుగా పాల్గొని తమ చేతుల మీదుగా 'ఉద్దీపకం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ డైరెక్టర్ తేజావత్ శివ హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, జయదేవ్, సురేష్, నాగేంద్రమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భట్టు అరుణ్ మాట్లాడుతూ... గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు నిర్మాణం కోసం ఐటీడీఏ పిఓ బి. రాహుల్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.




# మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### కోట్ల రూపాయల పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన లు, మరికొన్ని ప్రారంభోత్సవ లు

చండ్రుగొండ ప్రభాతవార్త



చండ్రుగొండ మండలంలోని సోమవారం ఎంపీ రామసహాయము రఘురాం రెడ్డి అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన చేసినారు ముందుగా వెంకటాయ తండా గ్రామపంచాయతీ కర్లల బోడు గ్రామంలోనే ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ చేసి అనంతరం వంక నెంబర్ గ్రామంలోని పలు అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసినారు బాల్య తండ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీని ప్రారంభించారు అనంతరం రావికంపాడు గ్రామంలో ఉన్న సిసి రోడ్డును ప్రారంభించారు అదే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ్యా నిర్మాణంలో భాగంగా బాల ఆలయ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసినారు అదేవిధంగా తిప్పనపల్లి గ్రామపంచాయతీ లో పలు రోడ్లకు శంకుస్థాపనలతో పాటు ఒంటి గుడిసెలోని చేతిపంపును ప్రారంభించారు అదేవిధంగా మమ్మద్ నగర్ గ్రామంలోని నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రంతో పాటు ప్రహరీని ప్రారంభించినారు అనంతరం సీతయ్య గూడెం గ్రామం నుండి వెంగళరావు ప్రాజెక్టుకు వెళ్లే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి పార్టీ జెండాను ఎగరవేశారుమండలంలో పర్యటించిన ఎంపీ రామసాయము రఘురాం రెడ్డి ఎమ్మెల్యే జారే కు ఆ పార్టీ కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతూ శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలోని సంబంధిత వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఆ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికుల హక్కులను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 17:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల హక్కులను విస్మరిస్తున్నా యని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. ఏఐటియుసి మండల కార్యదర్శి చాంద్ పాషా అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ పోరాటాలకు ఆకర్షితులైన 50 మంది టీయుసిఐ ఆటో కార్మికులకు కండువా కప్పి వారిని సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఆటో కార్మికులు నష్టపోతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కాలం గడుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా అమలు చేయటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు, ఆటో స్టాండ్ లను ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల రాఘవేంద్రరావు, వల్లమల సామేలు, గార్లపాటి వీరభద్రం, యాసా రోశయ్య, గార్లపాటి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి

### పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహణ.

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### మండల స్థాయి ప్రజావాణి విజయవంతం

### ప్రజల నుంచి మంచి స్పందన 23 వినతిపత్రాలు సేకరణ

పాల్వంచ,ఆగస్టు 17,ప్రభాత వార్త:



పాల్వంచ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు,వినతిపత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించారు .కార్యక్రమంలో మొత్తం 23 మంది పిటిషనర్లు వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు పరిశీలించి,సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటోందని అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి: బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మీ ్మదేవిపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు ఎంపీ వద్దిరాజురవిచంద్ర, నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీ ్మదేవిపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీ ్మదేవిపల్లి మండల ఎమ్మార్వో కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు కల్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా అండగా నిలిచాయని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం భారంగా మారకుండా ఈ పథకాలు ఎంతోమందికి సహాయపడ్డాయని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ పథకాల ద్వారా అనేక పేద కుటుంబాల ఇళ్లలో ఆనందం, సంతోషం వెల్లివిరిసిందని వారు తెలిపారు. అలాంటి ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయాలని ప్రభుత్వం ఆలోచించడం సరైన నిర్ణయం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపైవిమర్శలు చేసిన బీఆర్ఎస్ నాయకులు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదలకు ఉపయోగపడుతున్న పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. కల్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా యథా విధిగా కొనసాగించాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఎదురుగడ్డ సురేష్, వినోద్, ఉపసర్పంచ్ శ్రీను, శ్రీకాంత్ నాయక్, రాజవరపుమురళి, తరాల దాము, తరాల మహేష్, శ్రీను పొగాకు వెంకటేశ్వర్లు, శివ, లాలు తండా శ్రీను, ఉప సర్పంచ్ బట్టు రవి, మంగ్య, స్టేజి రమేష్, లావుడియా ప్రసాద్, పెద్దతండ రవి, శివ, చిన్న, నాగరాజు, చిన్ని, వంశీ, చిన్ను, పూర్ణా చారి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.



ఎర్రుపాలెం, ఆగస్ట్ 17: ప్రభాతవార్త .

పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎర్రుపాలెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేలాది కుటుంబాలకు అండగా నిలిచాయని నాయకులు పేర్కొన్నారు. అయితే ఈ పథకాల అమలుకు సంబంధించి హైకోర్టులో దాఖలైన కేసు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లన మధ్యంతర ఉత్తర్వులు వెలువడటంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఇప్పటికే వివాహాలు చేసుకున్న పేద కుటుంబాలు, వివాహాలకు సిద్ధమవుతున్న ఆడబిడ్డల తల్లిదండ్రులు ఈ పరిణామంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుకు సంబంధించి ప్రభుత్వం వెంటనే సమగ్ర కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి, పథకాల కింద లబ్ధిదారులకు అందాల్సిన ఆర్థిక సాయం నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అర్హత సాధించిన లబ్ధిదారులకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని ఆలస్యం చేయకుండా అందించాలని కోరారు. పేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే ఈ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయొద్దని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరాయంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ పథకాలపై ఆధారపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి, బొర్ర నరసింహారావు, యరమల కృష్ణారెడ్డి, గద్దల శ్రీనివాసరావు, వేమిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, కూరపాటి నాగేశ్వరరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దొంగ నాటకాలు



బోనకల్, ప్రభాతవార్త:

తన పదేళ్ల పాలనలో రైతుల ఉసురుపోసుకుని, అధికార మదంతో నోళ్ల నొక్కిన బి.ఆర్.ఎస్ పార్టీ, నేడు అధికారం పోగానే దొంగ ఏడుపులు ఏడుస్తుండటం సిగ్గుచేటని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. బోనకల్ మండలం ఆళ్ళపాడురాయన్నపేట గ్రామాల మధ్య ఉన్న జాలిమూడి కాలువ పూడికతీత పనులను అడ్డుకుంన బి ఆర్ ఎస్ నాయకుడు లింగాల కమల్ రాజ్ రైతులను ముందుబెట్టి ఆడుతున్న నాటకాలపై శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విరుచుకుపడ్డారు.

2013లో మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే రైతుల ప్రయోజనాల కోసం జాలిమూడి కాలువ తవ్వకానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అయితే ఆ సమయానికి పరిహారం పంపిణీ పూర్తికాకపోవడంతో పనులు నిలిచాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బి.ఆర్.ఎస్ నేతలు తమ కడుపు నింపుకోవడానికి దౌర్జన్యాలకు తెగబడ్డారని ఆరోపించారు. తమ పెద్దల అధికార బలంతో రైతులకు కాపలా పెట్టి నిర్బంధించి, పైసా పరిహారం ఇవ్వకుండా, బెదిరించి దౌర్జన్యంగా భూములను లాక్కున్న నీచ చరిత్ర బిఆర్ ఎస్ దేనని మండిపడ్డారు. అప్పటి మంత్రులు, కమల్ రాజ్ తిరిగినా కనికరించని ద్రోహులు అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లూ కమల్ రాజ్ ఏం చేశారు?" అని రామకోటేశ్వరరావు నిలదీశారు. తమ భూములకు పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కమల్ రాజ్ ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా, వారిని కనీసం మనుషులుగా కూడా చూడకుండా గెంటేసిన ద్రోహులు నేడు రైతు రక్షకుల్లా నటిస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నాడు రైతులకు తీవ్ర అన్యాయం చేసి, వారికి దక్కాల్సిన హక్కులను కాలరాసిన . బిఆర్ ఎస్ నేతలకు, నేడు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేనేలేదని స్పష్టం చేశారు.

ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం నేడు రాష్ట్రంలో ఉన్నది ప్రజల, రైతుల కాంగ్రెస్ ప్రభుత్వమని.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రతి పేదవాడికి, రైతుకు పార్టీలతో సంబంధం లేకుండా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ నేతలు చేసిన పాపాలను కడిగేసి, జాలిమూడి కాలువ బాధిత రైతులకు పరిహారం అందేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన న్యాయం జరిపిస్తామని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ నేతలు ఇప్పటికైనా తమ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను వాడుకోవడం మానకపోతే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబుతో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తిలో విలీనం చేయవద్దు, పాలిటెక్నిక్ గొంతు కోయొద్దు..

### జీవో97 వెంటనే రద్దు చేయాలి..

### పాలిటెక్నిక్ అధ్యాపకులు సిబ్బంది నిరసన



మధిర ఆగస్టు 17 ప్రభాతవార్త

పాలిటెక్నిక్ విద్యా విధానాన్ని స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రక్రియ లో భాగంగా విడుదల చేసిన జీవో 97 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పాలిటెక్నిక్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు మధిర పాలిటెక్నిక్ కాలేజ్ నందు అధ్యాపకులు సిబ్బంది విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖలోనే ఉంచాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాక ఉద్యోగులకు అభద్రత భావం ఏర్పడిందని వారి డిమాండ్ల మీద చర్చించకుండా ప్రభుత్వం నేరుగా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి కాలేజీలు మార్చడం వలన విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరముగా తయారవుతుందని అన్నారు. దీనివలన పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే. సాంబయ్య, జనరల్ హెడ్ వినోద్ కుమార్,ఏవో జనహత్ అప్రోచ్ , మెకానికల్ హెచ్వోడి విజయలక్ష్మి,, అధ్యాపకులు రమేష్, రామకృష్ణ, చెన్నకేశవరావు. అపర్ణ, సింధూర, వీరేందర్, మనోహర్ ,రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు . ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరస నప్రభుత్వం విడుదల చేసిన జీవో 97 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు కళాశాల ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## మండలాల్లో మద్యం మాఫియాని అరికట్టాలి

ధర్నా వైరా టౌన్ ఆగస్టు 17 (ప్రభాతవార్త)

సిండికేట్ పేరుతో మద్యం వ్యాపారులు చేస్తున్న ఆర్థిక దోపిడీ అక్రమాలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి ఎస్కె కాసిం డిమాండ్ చేశారు. సోమవారం వైరా ఎక్సైజ్ సర్కిల్ వైరాఆఫీస్ ముందు మాట్లాడుతూ కొణిజర్ల వైరా ,తల్లాడ మండలంలో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఒక్కొక్క సీసాపై అదనంగా రూ30 నుంచి 50 రూపాయల వరకు వసూలు వసూళ్లు చేస్తున్నారు. బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసి సమయపాలన లేకుండా మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉండడంతో పేదలు మద్యానికి బానిసై ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతి మండలంలో 200 పైగా బెల్ట్ షాపులు గ్రామాలలో ఉ న్నాయని ప్రతి మనిషి మద్యానికిబానిసై ఆర్థికంగా నష్టపోతున్నారని, మద్యం వ్యాపారులుకోట్లదిరూపాయలు గడిస్తున్నారు. మెమొరాం దాన్ని ఎక్సైజ్ శాఖ అధికారికి అందజేయడానికి వెళితే తీసుకోకుండా నిరాకరించడం దురదృష్టకరమైన భావిస్తున్నామన్నారు.,




# ఆ గ్రామంలో అంతా క్రిస్టియన్ సంప్రదాయ వాసులే

### వైకుంఠధామం నిర్మాణంతో నిధుల దుర్వినియోగం

### నిర్లక్ష్యంగా నిరుపయోగంగా మారిన నిర్మాణం

### తక్షణమే విచారణ నిర్వహించాలని గ్రామస్తుల డిమాండ్

మధిర ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆ గ్రామమంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. వీరంతా తరాల నుండి క్రిస్టియానిటీకి సంప్రదాయాలకు అనుగుణంగా జీవనం సాగిస్తూ వస్తున్నారు. ఈ గ్రామంలో గత ప్రభుత్వ కాలం లో వైకుంఠధామం పేరుతో అధికారులు నిర్మాణాలు చేసేందుకు సిద్ధమైనప్పుడు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. అయినప్పటికీ లక్షల నిధులతో గ్రామంలో వైకుంఠ ధామ నిర్మాణం చేశారు.. నిరుపయోగం లేకుండా లక్షల రూపాయలను దుర్వినియోగం చేసి నిర్మాణం చేపట్టిన ఈ కట్టడం నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికి బిల్లుల చెల్లింపులు పూర్తికాగా, అవసరం లేని కట్టడానికి లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందనేది సుస్పష్టం. మధిర మండల పరిధిలోని బయ్యారం గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం కు సంబంధించి వెలుగు చూసిన అంశాలు ఇలా ఉన్నాయి. గత ప్రభుత్వ కాలంలో మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన వైకుంఠధామం నిర్మాణ పనులలో భాగంగా బయ్యారం గ్రామంలోనూ వైకుంఠధామం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఈ విషయమై గ్రామస్తులు పెద్ద ఎత్తున తమ సాంప్రదాయ అలవాటులకు అనుగుణంగా వైకుంఠధామ నిర్మాణం చేపట్టాలని ఇందుకు అవసరమైన నిధులను భూమిని కేటాయించాలని అధికారులకు విన్నవించారు. అయితే కేవలం వైకుంఠధామాల నిర్మాణాలకు మాత్రమే ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని ఇతర విధానాలకు అనుమతులు లేవని నిధులు మంజూరు చేసే అవకాశం లేదంటూ మండల పరిషత్ వేదికగా అధికారులు



సమాధానం ఇచ్చారు. ఆయనప్పటికీ గ్రామస్తులు తమ గ్రామంలో వైకుంఠధామ నిర్మాణం చేపట్టవద్దని పేర్కొన్నప్పటికీ నిధుల మంజూరు కావడంతో స్థల సేకరణ చేయడంతో పాటు నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేశారు. కాగా ఈ పనులకు సంబంధించి అధికారులు ఎవరికి కాంట్రాక్టులు ఇచ్చారు ఎంత మేరకు నిధులు మంజూరయ్యాయి ఎంత మేర నిధులు విడుదల చేశారు అనేది గ్రామస్తులకు తెలియకపోవడం పంచాయతీ కి కూడా ఈ పరిస్థితిపై స్పష్టమైన నివేదిక లేకపోవడంతో సందిగ్ధత నెలకొంది. సర్పంచుల పదవీకాలం ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఈ అంశం పక్క దారిపట్టింది. ప్రభుత్వం మారింది కొత్తగా పంచాయతీలు ఏర్పడ్డాయి అయినప్పటికీ గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం కు సంబంధించి పనులు పూర్తయినట్లు అధికారులు ధ్రువీకరించినప్పటికీ నేటికీ దానిని ప్రారంభించకపోవడం గమనార్హం. గత ప్రభుత్వ కాలంలో బిల్లుల చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలుస్తున్న క్రమంలో నిరుపయోగంగా మారిన ఈ కట్టడం కు సంబంధించి ప్రజా ధనం దుర్వినియోగం పై ప్రజలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. గ్రామస్తులు ముకుమ్మడిగా చేసిన తీర్మానాన్ని కాదని వైకుంఠధామ నిర్మాణం చేపట్టడమే కాకుండా ఎవరి ప్రయోజనాల కోసం దానిని నిర్మించారు అనేది ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. తక్షణమే బయ్యారం గ్రామంలో నిర్మాణం చేపట్టిన వైకుంఠధామం కు సంబంధించి అనుమతులు మంజూరైన నిధులు చెల్లించిన నిధులు బిల్లులు ప్రస్తుతం నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన ఈ కట్టడానికి బాధ్యులు ఎవరు అనే విషయమై విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# సీతారామ విధ్వంసంపై.. సీఎం సీరియస్

**రాజీవ్ లింక్ కెనాల్ నాణ్యత నిగ్గు తేల్చాలని ఆదేశం**
**డ్యాం సేఫ్టీ షరతులు అనుసరించాలని మొన్ననే చెప్పారు**
**ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఇరిగేషన్ అధికారుల సాకులు హాస్యాస్పదమంటూ విమర్శలు**
**గోదావరి నుంచి నీరు లిఫ్ట్ చేసింది ఒక పంపు మాత్రమే**
**దాని సామర్ధ్యం 1589 క్యుసెక్కులు**
**మరి కాలువలో 1700 ఎక్కడినుంచి వచ్చాయి**
**లోడెక్కువైతే కెనాల్స్ ఇలా కొట్టుకుపోతాయా**
**ఈ వాదన చట్టం ముందు నిలబడుతుందా**
**కాంట్రాక్టర్లే ఇంజనీర్ల కొంపముంచారా**
**అప్రదిష్టపాలవుతున్న నీటిపారుదల విభాగం**
**త్వరలో జాతీయ ఎస్‌టి కమీషన్ పరిశీలన**



అశ్వారావుపేట/ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ రాజీవ్ లింక్ కెనాల్లో అనేక చోట్ల సైడ్ కాంక్రీట్ లెయింగ్ కొట్టుకుపోయి స్ట్రక్చర్స్ విధ్వంస ఉదంతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా సీరియస్‌గా ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. గరిష్ఠంగా ఈ పోర్షన్‌కోసం రూ.70 కోట్ల నిధులను వెచ్చించిన విషయం తెలిసిందే. అసలు ఇందులో ఏం జరిగిందో తక్షణం నిపుణుల కమిటీతో ఖచ్చితమైన అధ్యయనం జరిపి.,ఆ నివేదికను సమర్పించాలని., బాధ్యులపై చర్యలు తీసుకోవాలని., పాడయిన చోట్ల మరమ్మతులు చేపట్టాలని.,ఆయన అదేశించినట్లు తెలుస్తున్నది. పైగా ఇక్కడే మరొక ఆసక్తికర సందర్భం యాధృఛ్ఛికంగా తారసపడింది కూడా. అదేమంటే ఈనెల 12 న సిఎం రేవంత్‌రెడ్డి ఆన్‌గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పురోగతిమీద హైద్రాబాద్‌లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఇందులో రేవంత్ మాట్లాడుతూ "జాతీయ డ్యాం సేఫ్టీ నిపుణుల మార్గదర్శకాలను తప్పకుండా అనుసరించాలని" నిర్దేశించారు. కానీ ఇంతలోనే ఈ ఘోరం బయటపడింది. దీనిపై ఇరిగేషన్ మంత్రిత్వశాఖా అప్రమత్తమై పరిస్థితిని సమీక్షిస్తున్నారట. దేశ స్థాయిలో ఇది చర్చనీయాంశమయ్యాక.,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ మెగా లిఫ్ట్ ద్వారా గరిష్ఠంగా 7 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు స్థిరీకరణకు నిద్రాహారాలు మాని ఆకాంక్షిస్తున్న పరిస్థితుల్లో ఇలాంటి అప్రదిష్ట ఎదురైతే ఎందుకు ఊరుకుంటారు. అందుకే ఆవైపుగా జరిగే తదుపరి చర్యలు ఎలాగూ తప్పవు. ఇదిలా ఉంటే ఈ నాశనానికి గల కారణాలను "ప్రాజెక్ట్స్ ఎస్‌ఈ" పేరుతో "గూగుల్లో" పొందుపరచిన విధానం చాలా హాస్యాస్పదంగా ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాని సారాంశమేమంటే., " కాలువ సామర్ధ్యం కేవలం 1400 క్యుసెక్కులు కాగా.,తమ శాఖ వారు పొరపాటున 1800 క్యుసెక్కుల నీటిని విడుదల చేశారు. అందువల్ల అదనంగా వచ్చిన 300 క్యుసెక్కుల అడిషినల్ లోడ్ కాలువల సైడ్ కాంక్రీట్ లెయింగ్‌ని తుడిచిపెట్టేసింది." ఇదీ సంగతి. ఇలాంటి పొంతనలేని స్టేట్‌మెంట్ ఒకటి అప్‌లోడ్ అయింది. మరి నిజంగా దీనికి స్టేట్ ఇరిగేషన్ వారు బాధ్యులా కాదా.,అసలీ స్టేట్‌మెంట్‌తో వారికి సంబంధం ఉందా లేదా అనేది మాత్రం ఖచ్చితంగా చెప్పలేం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రమే ఇరిగేషన్ ఇంజనీర్లు అభాసుపాలవ్వక తప్పదు. ఎందుకంటే.,మొన్న పదిరోజుల పాటు గోదావరి లిఫ్ట్ పాయింట్ వద్ద నీటిని తీసుకున్నది కేవలం ఒక పంపు మాత్రమే. 25 మెగావాట్ల ఈ పంప్ లిఫ్ట్ కెపాసిటీ కేవలం 1589 క్యుసెక్కులు. మరి రాజీవ్ లింక్ కెనాల్లోకి 1700 ఎక్కడినుంచి పుట్టుకొచ్చాయో ఆ ఇంజనీర్లే వివరించి చెప్పాలి. అక్కడసలు లిఫ్టింగ్ స్కోపే లేనప్పుడు ఇది నిజమై ఉండకపోవచ్చు. సరే కాసేపు నిజమే అనుకుందాం.,1400 మాత్రమే వదలాల్సిన కాలువలోకి 1700 అనుమతించిన అధికారి ఎవరు ? ఆయన అంత నిర్లక్ష్యంగా ఎందుకున్నారు ? సదరు అధికారిపై ఏదేని శాఖాపర చర్యలకు నిర్ణయం తీసుకున్నారా ? తీసుకున్నట్లయితే అసలు వాటి వివరాలేమిటి ? 1400 క్యుసెక్కులు విడుదల చేయాల్సి ఉండగా.,1700 రిలీజ్ చేశామని మీరే ఆ సైట్‌లో చెప్పినట్లు నమోదయింది. కాబట్టి ఆ తప్పుని మీరే చేశామని చెప్పకనే చెప్పారా లేదా? మరి ఇంత సింపుల్‌గా ఓ మౌఖిక వాంగ్మూలం ఇచ్చేసి తప్పించుకోడానికి ఇదేమీ చిన్నపిల్లల ఆట కాదుకదా ? వేల కోట్ల రూపాయల ప్రజాధనం. అంతకుమించి రాష్ట్ర ప్రభుత్వాల కలల సౌధాలు. సంఘటన బయటపడి 48 గంటలు గడిచింది కదా ఎవరిమీదైనా చర్యలకు ఉపక్రమించారా? ఈ ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పరు. నాల్గు రోజులైతే అంతా మరచిపోతారులే అనే ధీమాతో వ్యవహరిస్తున్నారా? ఈ పప్పులుడక్కపోవచ్చు. నాణ్యతా లోపాలు నేరుగా ప్రజల్లోకి వెళ్ళిపోయాయి. ఇప్పుడు వాళ్ళే నిలదీస్తున్నారు. కాంట్రాక్టర్ల రాజకీయ బలంముందు ఇరిగేషన్ ఇంజనీర్లు తలదించుకోక తప్పని స్థితివల్లే ఈరోజున ఈ కాలువల నాణ్యత గోదాట్లో కలిసిందనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. వాళ్ళ రాజకీయ శక్తియుక్తుల ముందర ఇంజనీర్ల పర్యవేక్షణ సాగడం లేదని, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అవడంవల్లనే ఈ దుస్థితి ఎదురైందనే ఆరోపణలూ పుట్టుకొస్తున్నాయి.

### ఈ వాంగ్మూలానికి చట్టబద్ధత లేదు

ఇప్పుడేదైతే ఇంజనీర్లు చెప్పారంటూ గూగుల్లో రికార్డయిందో ఈ స్టేట్‌మెంట్‌కి ఏవిధమైన చట్టబద్ధత ఉండదని నిపుణులు చెబుతున్నారు. పొరబాటున కాలువల్లోకి అదనపు నీటిని వదిలేశామని, అందుకే లెయింగ్ నాశనమైందని చెప్పేసి ఊరుకుంటే కుదరదని ఇక్కడే ఇంజనీర్లు నిలువునా ఇరుక్కుపోయారని అంటున్నారు. రేపొద్దున్న దీనిపై ఏదేని చట్టబద్ధమైన విచారణా కమీషన్ నియమించబడితే.,ఫోరెన్సిక్ ఇంజనీరింగ్ ఎక్స్‌పర్ట్ కమిటీ ముందర ఇలాంటి వాదనలే చేస్తే అది క్షమించరానిదిగానూ., అదే పాయింట్‌మీద సంబంధిత ఇంజనీర్లను ప్రాసిక్యూట్ చేసేలానూ పరిస్థితులు దారితీస్తాయని వారు వివరిస్తూ., ఇది అవినీతి.,నాణ్యతాలేమి కిందకి వస్తుందని బల్లగుద్ది మరీ చెబుతున్నారు.

### జాతీయ ఎస్‌టి కమీషన్ పరిశీలన

బహుశా ఈనెల 26వ తేదీన రాజీవ్‌లింక్ కెనాల్ విధ్వంసంపై జాతీయ ఎస్‌టి కమీషన్ అధ్యయనం చేయనున్నది.

ఇప్పటికే కొన్ని గిరిజన సంఘాలు ఫిర్యాదు చేశాయి. గిరిజన ప్రాంతాలగుండా వెళ్ళే ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కాలువలు ఇంత బలహీనంగా ఉంటే ఇది రేపొద్దున పర్యావరణ విఘాతానికి దారి తీస్తుందని.,కేంద్ర జలవనరుల సంఘం అలానే డ్యామ్‌సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కారని వారా ఫిర్యాదులో ఆరోపించినట్లు తెలుస్తున్నది. దీంతో కదిలిన ఎస్‌టి కమీషన్ అసలేం జరిగిందో తెలుసుకోడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఇదిలా ఉంటే తాజా ఇరిగేషన్ నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపించేందుకు సిబి సిఐడికి కూడా ఫిర్యాదులు వెళ్ళనున్నాయి. రేపటినుంచీ మరిన్ని సాంకేతిక అంశాలతో కూడిన ఆసక్తికర కథనాలను అందించడం జరుగుతుంది.

## నీట్‌పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**పరీక్ష కేంద్రంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి**
**అభ్యర్థుల గుర్తింపు, సీసీటీవీ, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి...**
**ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, ఆగష్టు 17 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ-2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు, సాంకేతిక అంతరాయాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నీట్‌పీజీ-2026 పరీక్ష ఈ నెల 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సుజాతనగర్‌లోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించనున్నారు. జిల్లాలో ఇదే ఏకైక పరీక్షా కేంద్రం కాగా, మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థుల ఫ్రిస్కింగ్, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా, మాల్‌ప్రాక్టీస్ నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు, వాటర్ బాటిల్లు, ఎటువంటి వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరాదని, నిశితంగా పరిశీలించిన తర్వాతను మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. పరీక్ష సమయాల్లో విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఇంటర్నెట్, సీసీటీవీ కెమెరాలు తదితర సాంకేతిక సదుపాయాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తుగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ పరీక్షా కేంద్రాన్ని ముందుగానే సందర్శించి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను ఆ సమయంలో మూసివేయించాలి. పరీక్ష సమయంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.అభ్యర్థులకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ తదితరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్, అవకతవకలకు అవకాశం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ వి. కృష్ణ ప్రసాద్‌ను డ్యూటీ మేజిస్ట్రేట్‌గా నియమించారు. కొత్తగూడెం ఆర్డీఓ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ పరీక్ష సమయంలో తనిఖీలు నిర్వహించనున్నారు.పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ బి. శ్రీకాంత్, అబ్జర్వర్‌గా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు విధులు నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రతి అధికారి తనకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీట్‌పీజీ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, విద్య, ఎన్‌ఐసీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ వో పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా ఇంటర్మీ డియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సుజాత నగర్ తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాబలిపురం నుంచి.. నాచారానికి స్వామివారి విగ్రహాలు

**ఏకశిలా విగ్రహాల శోభాయాత్రకు ఘనస్వాగతం**
**ఏన్కూరులో ఘన స్వాగతం..**
**మంగళవాయిద్యాలు..కోలాటాలతో ఊరేగింపు**

ఏన్కూరు,ఆగస్టు 17, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా ఏనుకూరు మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య శ్రీ వీరభద్రస్వామి గుట్టపై స్వ యంభువుగా వెలిసిన కలియుగ వైకుంఠనాథుడు.. హిందూమతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధించబడే శ్రీ మహా విష్ణువు యొక్క ప్రత్యక్ష అవతారము..శ్రీ అద్భుత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా..తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం..నుంచి ఏకశిలా రూపంలో ప్రత్యేకంగా తయారు చేసిన శ్రీ అద్భుత శ్రీ వెంకటేశ్వరస్వామి..శ్రీ లక్ష్మీ ౹ తాయారు అమ్మవార్ల విగ్రహాలను నాచారం ఆలయానికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఏనుకూరులో స్వామివారి..అమ్మవారి విగ్రహాలకు భక్తులు సాయి నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నుండి మహిళలు ఘన స్వాగతం పలికారు.మంగళ వాయిద్యా లు నడుమ సాగిన శోభాయాత్రలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు..మాలోతు రాందాస్ నాయక్.. పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శించుకుని పూజలు నిర్వహించారు.మంగళవాయిద్యాల నడుమ..కోలాట ప్రదర్శ నలతో భక్తులు ఆధ్యాత్మిక ఉత్సాహంతో స్వాగతం పలికి..విగ్రహాలను ప్రత్యేక ఊరేగింపుగా నాచారం గ్రామం లోని అద్భుత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు తీసుకెళ్లారు.మార్గమంతా భక్తులు స్వామివారిని దర్శించుకు ని..పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాం దాస్ నాయక్ పాల్గొని స్వామివారి..అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏకశిలా రూపంలో రూ పొందించిన శ్రీ వెంకటేశ్వర స్వామి..శ్రీ లక్ష్మీ ౹ తాయారు అమ్మవార్ల విగ్రహాలను నాచారం ఆలయానికి చేరుకోవడంతో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.వీరభద్ర స్వా మి గుట్టపై శ్రీ అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొలువు చేరడంతో ఈ ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక క్షే త్రం గా అభివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.స్వామి వారి విగ్రహాల శోభాయాత్రతో ఏను కూరు..నాచారం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,భక్తులు,మహిళలు,కోలాటం బృందం సభ్యులు,గ్రామ స్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతతో పోలీసు సేవలు మరింత వేగవంతం

**సీసీటీఎన్ఎస్ 2.౦, నాట్‌గ్రిడ్, గాండీవ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలి**
**ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మిక తనిఖీ**



ఇల్లందు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు.బాధితులతో మర్యాదగా వ్యవహరించాలిపోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను బాధ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.సాంకేతిక వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిసీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకుని పోలీసు సేవలను వేగవంతం చేయాలని తెలిపారు. సీఈఐఆర్ వ్యవస్థ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు.అనుమానితుల కదలికలపై నిఘాపోలీస్ స్టేషన్ పరిధిలోని అనుమానితుల పట్టికలు, రౌడీ షీట్లను నిరంతరం సమీక్షించాలని ఎస్పీ సూచించారు. ఆయా వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సైబర్ మోసాలపై విస్తృత అవగాహసైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు మోసాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదుల విషయంలో వేగంగా స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలిపోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. నీలిరంగు గస్తీ వాహనాలతో విస్తృతంగా పర్యటించాలని, అత్యవసర సేవల కోసం వచ్చే 112 నంబరు సమాచారంపై వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధి తులకు అండగా నిలవాలని ఆదేశించారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషిపోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో ఎస్పీ మాట్లాడి వారి విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ తనిఖీలో ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు, ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సైలు ఉమా, సారంగపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితా విడుదల

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా, గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందన్నారు. ఇందులో 5,24,894 మంది పురుష, 5,60,973 మంది మహిళా, 60 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,33,004 మంది అంటే 12.24 శాతం ఓటర్లను అనామలీస్ గుర్తించగా, 43,131 మంది అంటే 3.97 శాతం ఓటర్లకు మ్యాపింగ్ కానట్లు గుర్తించినట్లు మొత్తం 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

### నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

### ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాలి..

ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేనట్లయితే బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ceotelangana.nic. వెబ్‌సైట్ ద్వారా తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించు కోవాలని జిల్లా కలెక్టర్ న వా చిం చా రు.

ముసాయిదా జాబితాలో పేరు లేనట్లయితే లేదా వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 16, 2026లోగా అభ్యంతరాన్ని సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారమ్6 ద్వారా సెప్టెంబర్ 16లోగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు...

### అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు..

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.చనిపోయిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు తెలియజేయడానికి ఫారమ్7, మొబైల్ నంబర్ నవీకరణ, చిరునామా మార్పు, ఓటరు గుర్తింపు కార్డులో వివరాల సవరణలకు ఫారమ్8 వినియోగించుకోవచ్చని వివరించారు...

### క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం..

ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని చెప్పారు.

### అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకునేలా సహకరించాలని సూచించారు.ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధులు బి.వేణు గోపాల్, సతీష్ బాబు, ఎం.రమేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఎం డి.తిరుపతి రావు, కె.ప్రకాశం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సిహెచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు, జి.సూర్య నారాయణ, బిఎస్పీ వేల్పుల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం...**
**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**ఖమ్మం జిల్లాలో 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**
**1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు**
**ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

## కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలి.



పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 17.

పేద మధ్యతరగతి కుటుంబాలలోని పెళ్లీడు ఆడబిడ్డల కళ్యాణం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలని మండల బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్డులో ధర్నా నిర్వహించారు.పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి,ఆర్థిక భరోసాకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. పేద,నిరుపేద , మధ్యతరగతి కుటుంబాలలోని ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదని సదుద్దేశంతో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 లో ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి పగడ్బందీగా అమలు చేశారని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, బంగారం సంగతి దేవుడెరుగు ఉన్న పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు.కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల శ్రేణులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### కీలకమైన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో రవాణా వసతులు, వరద రక్షణ, పారిశ్రామికాభివృద్ధికి రూ. 283.73 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయని అన్నారు. ముఖ్యంగా రహదారుల విస్తరణ, వరద నివారణ చర్యల కోసం హెచ్ఏఎం ఫేజ్1 కింద మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల్లోని గ్రామీణ రోడ్లకు మహర్దశ కలగనుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 200 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు పూర్తి కానున్నాయని అన్నారు.ఆర్ అండ్ బీ ద్వారా రూ.185.57 కోట్లతో 114.20 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం,పంచాయతీ రాజ్ ద్వారా రూ. 64.46 కోట్లతో 21 రోడ్లు 79.89 కిలోమీటర్లు నిర్మాణం జరగనున్నట్లుతెలిపారు. ప్రధాన మార్గాలు బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్డు నుంచి మణుగూరు మీదుగా ములుగు జిల్లా మంగపేట మండలం బ్రాహ్మణపల్లి వరకు, అలాగే ఆళ్లపల్లి నుంచి అనిశెట్టిపల్లి వరకు ప్రధాన రోడ్ల నిర్మాణం చేపడతారని అన్నారు.గోదావరి వరద నివారణకు బూర్గంపాడు మండలంలోని సంజీవరెడ్డిపాలెం నుంచి నాగినేనిప్రోలు వరకు ఫ్లడ్ బ్యాంకుల నిర్మాణానికి రూ. 33.72 కోట్ల పరిపాలనా అనుమతులు లభించాయని అన్నారు. మణుగూరుఏరియాలో పీకేఓసీడీప్ సైడ్ బొగ్గు గని సింగరేణి సంస్థకే దక్కేలా శాసనసభలో, ప్రభుత్వంతో మాట్లాడి సాధించామని ఎమ్మెల్యే పాయం తెలిపారు. దీనివల్ల రాబోయే 20 ఏళ్ల పాటు వేలాది మంది కార్మికుల ఉద్యోగ భద్రతతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

మణుగూరు ఏరియా డీప్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా ప్రత్యేక చొరవ చూపించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క, మంత్రులు పొంగులేటి తుమ్మల నాగేశ్వరరావులకు, రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో పీరినాకి నవీన్, కురం రవి, పొలమూరి రాజు, సామా శ్రీనివాసరెడ్డి, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్ రెడ్డి, శివ, సైదులు, గాండ్ల సురేష్, కూరపాటి సౌజన్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో హెల్త్ క్యాంప్



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన విప్పల గుంపులో సోమవారం వైద్య శిబిరం నిర్వహించి, గ్రామీణులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాదేవి గృహ సందర్శన చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, తప్పనిసరిగా దోమతెరలు వాడాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిల్వ ఉన్న నీటి గుంటల్లో యాంటీ లార్వా, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే వైద్యులు డాక్టర్ తరుణ్, ఆరోగ్య పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 19న ఛలో విద్యుత్ సౌధ

మణుగూరు, ప్రభాతవార్త,

విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ (పీఆర్సీ ) అమలు చేయాలని మరియు ఇతర ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూటీజీపీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు మణుగూరు బీటీపీఎస్ రీజినల్ కన్వీనర్ బి.రవి ప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం బీటీపీఎస్ ప్రధాన గేటు వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఛలో విద్యుత్ సౌధ మహా ధర్నా వాల్ పోస్టర్‌ను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టీజీపీఈఏ బ్రాంచ్ సెక్రటరీ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పీఆర్ సీ తో పాటు వైటీపీఎస్ ప్రైవేటీకరణకు వేసిన టెండర్లను వెంటనే రద్దు చేయాలనే డిమాండ్లతో పాటు మొత్తం 14 ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈ ఆందోళన చేపడుతున్నట్లు చెప్పారు. టీఎస్ ఈఏ ఈఏ బ్రాంచ్ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వి. ప్రసాద్, వెంకట్రామ్, రమేష్, కే. ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు ముందుచూపుతో వ్యవహరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవిటిసి లో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్ల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ ఈ నెల 29 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ వో టూ జీ ఎం డి. వెంకట రామారావు శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్ల విధులు బాధ్యతతో కూడుకున్నవని, గనుల్లో పని ప్రదేశాలను నిశితంగా పరిశీలిస్తూ ముందుచూపుతో వ్యవహరించాలని సూచించారు. కార్మికులు సరైన రక్షణ పరికరాలు ధరించి భద్రతా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ముందే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్స నల్) ఎస్. రమేష్, ఐఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ శ్రీ వి. మదన్ నాయక్, ఏరియా రక్షణ అధికారి శ్రీ రామన్ వి. పాఠక్, ఎంవీటీసీ మేనేజర్ శ్రీ జి. నాగేశ్వరరావు, ఎస్ఈ బి. బాబ్జి, ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి పెద్దపీట



మణుగూరు , ప్రభాతవార్త, ఆగస్టు 17:

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రాపెద్ద పీట వేయడం జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం కళాశాల ప్రాంగణంలో రూ. 15 లక్షలతో చేపట్టనున్న గ్రౌండ్ లెవలింగ్ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రౌండ్ లెవలింగ్ పనులు పూర్తయితే క్రీడలు, సాంస్క ృతిక కార్యక్రమాలకు మైదానం ఎంతో అనుకూలంగా మారుతుందన్నారు. గ్రామీణ విద్యార్థుల ఉన్నత విద్య కోసం కాలేజీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసే కు ట్ర



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:

నిరు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మణుగూరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు పోశం నరసింహారావు అన్నారు. ఆయన సోమవారం బీఆర్ ఎస్ పార్టీ మాజీ టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలను కొనసాగించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పెళ్లిళ్లకు తులం బంగారం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించిన ఆయన, కోర్టు ఆదేశాలను గౌరవించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల, పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీను, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్, కృష్ణ, శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మణుగూరులో మంత్రి వివేక్ పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:

రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మంగళవారం మణుగూరులో పర్యటించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మంత్రి ఉదయం 11:30 గంటలకు మణుగూరు చేరుకుని, స్థానిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు భోజన విరామం తీసుకుని, 2:00 గంటలకు రోడ్డు మార్గాన మంచిర్యాల జిల్లా చెన్నూరుకు బయలుదేరుతారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం కోరారు.

# మంత్రి. ఎమ్మెల్యే చెప్పినా రోడ్డు సమస్యను పరిష్కరించడం లేదు..

**రోడ్డు నిర్మించి మా ఇంటిని కాపాడండి బాధితుల ఆవేదన..**

**. సమస్య పరిష్కరించమంటే మేమే కబ్జా చేసాము అంటూ బెదిరింపులు.**

**.. వ్యాపారానికి అడ్డుగా ఉన్నామని సమస్యను అడ్డుపెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు...**

**8 ఏళ్లుగా రోడ్డు సమస్యను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటున్న తల్లి కొడుకులు**

**ఇల్లందు ,అగస్ట్ 17, ప్రభాతవార్త:**

గడిచిన 8 ఏళ్లుగా మా వీధిలో ఉన్న రోడ్డు సమస్యలను పరిష్కరించకుండా అధికారులు పాలక ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని బాధితులు తల్లి కొడుకులైన బండి వెంకటమ్మ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఇల్లందు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఎనిమిదేళ్లుగా పడుతున్న ఆవేదనను వెలిబుచ్చారు. తమ లూయిస్ వసంత్ కుమార్ అనే వ్యక్తి చెందిన భూమిని కొనుగోలు చేసి 40 ఏళ్ల క్రితం ఇల్లు నిర్మించుకున్నామని భూమి కొనుగోలు చేసే సమయంలో మా ఇంటికి తూర్పు భాగాన 15 ఫీట్ల రోడ్డు వదిలేసి ఇతరులందరికీ భూమిని అమ్మారన్నారు. ఇది రాను రాను కబ్జా గురై రోడ్డు నిర్మాణానికి వీలు లేకుండా చేస్తున్న అంశం పైన గడిచిన 8 ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని తెలిపారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మంత్రులు ఎమ్మెల్యేలు సైతం వినతి పత్రాలు అందజేసినప్పటికీ అధికారులు సరైన సమాచారం వారికి ఇవ్వకపోవడంతో సమస్య అలాగే ఉందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించమని స్థానిక ఎమ్మెల్యే కోరం కనుక సూచించారు అన్నారు. మంత్రి సూచనల మేరకు తాను ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించగా ఆ భూమికి సంబంధించిన వారి వివరాలు తెలుసుకొని మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డేనియల్ సమస్య పరిష్కరించాలని తెలిపారు అన్నారు. ఈ భూమి డానియల్ మామగారైన లూయిస్ వసంత్ కుమార్ దని. అయితే అప్పుడు ఈ భూమిని వారి కుమారులకు తెలియకుండా వసంత్ కుమార్ తల్లి అందరికీ నోటిమాటన తెల్ల పేపర్ మీద అమ్మినట్లు ఇచ్చారని, వాటిపైన వారసులే గాని అమ్మిన వారి గాని సంతకాలు లేవని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. రోడ్డు



న ౕ వ ం న ౕ య న ౕ ం పరిష్కరించమని మంత్రి ఎమ్మెల్యే తెలిపితే చివరికి తాము నివసించే ఇల్లే కబ్జా రంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దీనికి తోడు మాపై అనేక తప్పుడు ఆరోపణలు తప్పుడు కేసులు ఫిర్యాదులు చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇక్కడ రోడ్డు సమస్యను పరిష్కరిస్తే ఇటీవల డానియల్ ప్రారంభించిన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఇబ్బందులు తలెత్తుతాయని స్థానికులంతా తిరుగుబాటు చేస్తారని ఉద్దేశంతో నా సమస్యను అడ్డుపెట్టుకొని పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఈ భూమి అమ్మిన వ్యక్తిని ఇతర ప్రాంతాలను పంపించారని ఆయనను పిలిపిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అధికారుల దిశగా ప్రయత్నించి మా సమస్యను పరిష్కరించి వరద ముంపు గురికాకుండా మాకు ఉన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# కళ్యాణ లక్ష్మి పై కాంగ్రెస్ కుట్రను అడ్డుకోవాలి: బి ఆర్ ఎస్

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మాజీ సీఎం కేసీఆర్ 2014లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన తులం బంగారం హామీని విస్మరించడమే కాకుండా, ప్రస్తుతం కోర్టు వ్యవహారాన్ని సాకుగా చూపి పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి అంశంలో హైకోర్టులో ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని వారు ప్రశ్నించారు. రైతు బీమా, రైతు బంధు, యూరియా కొరత వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు పేద మహిళలకు అండగా ఉన్న కళ్యాణ లక్ష్మి పథకాన్ని కూడా దూరం చేసే ప్రయత్నం



జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీను, హరిగోపాల్ శర్మ, మాజీ కౌన్సిలర్లు తోట లలిత శారద, కటకం పద్మావతి, కుంజా సతీష్, ఎస్. కె. పాషా, సోలోమన్ బల్లెం, పీకే శ్రీను, మహమ్మద్ యాకూబ్ పాషా, దుంపటి కృష్ణయ్య, కామిశెట్టి సైదులు, గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, ఎస్. కె. చాంద్ పాషా, నెమలి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచలక గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం

## ఐదుగురిని తీవ్రంగా కరిచి గాయపరిచిన వైనం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం తుమ్మలచలక గ్రామంలో ఒక్క రోజులోనే ఐదుగురిని తీవ్రంగా కరిచి దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది ఈ దాడిలో చీమల నాగరాజు ఊకే గోపాల్ ఊకె లలిత్ మహేస్ ఆర్ ఎమ్ వెంకన్న బుర్ర స్వామి తదితరులు గాయపడ్డారు కుక్క కాటుకు గురైన వ్యక్తులకు కుటుంబ సభ్యులు వెంటనే సులానగర్ ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ వారి సిబ్బంది ప్రథమ చికిత్స అందించి గాయాల తీవ్రత కారణంగా ప్రభుత్వ విద్యా ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు ఈ ఘటన తో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదంగా లేదా పిచ్చికుక్కలాగా ప్రవర్తించే కుక్కలు కనిపిస్తే దూరంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు



మండలంలోని పిచ్చికుక్కలను గుర్తించి వాటిని నియంత్రించాలని లేదా పునరవాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులు ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజల కోరుతున్నారు

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం కామేపల్లి లో పర్యటించా రు. ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై మండల సర్పంచులు ఎంపీడీవో ధరవత్ సోంలాల్ కు వినతి పత్రం అందజేశారు. అధికా రులు ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మా లపాటి సత్యనారాయణ, సర్పంచులు ఇట్ట శ్రీనివాస్, రెడ్యా, దీను, హనుమంతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, భూక్య సీతారాములు, అజ్మీర భాస్కర్, అజ్మీర కృష్ణ, గండు సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు కోట మైసమ్మ జాతర వేలం పాటలు

**కారేపల్లి ఆగస్టు17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి లో గల కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించే దుకాణాల వేలం పాటలు మంగళవారం జరగనున్నాయి దసరా పండుగ సందర్భంగా జాతరలో విక్రయించే దుకాణాల సముదాయాలకు అధికారులు వేలంపాటలకు ఆహ్వానించారు. సకాలంలో వ్యాపారులు పాటలకు హాజరుకావాలని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ పట్టాభి రామారావు, వెంకటయ్య తెలిపారు.

# అక్రమ వేటగాళ్లను కఠినంగా శిక్షించాలి

**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



జంతువులను వేటాడటానికి అక్రమంగా వేటగాళ్ల విద్యుత్తు ఉచ్చులకు జంతువులతో పాటు సాధారణ మనుషులు ఫారెస్ట్ అధికారులు బలి అవుతున్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయింది. దీనిలో భాగంగా ఇటీవల కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోతు దేవ్లా నాయక్ కుమారుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కర్తవ్య నిర్వహణలో భాగంగా ఫారెస్ట్ లో అక్రమంగా వేసిన విద్యుత్ తీగల కు తగిలి దుర్మరణం చెందారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ వేటగాళ్లను, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా భవిష్యత్తులో ఇలాంటి అధికారులను పోగొట్టుకోకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి మేము వెన్నుదన్నుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, రావూరి శ్రీనివాస్, ఏపూరి మల్లికార్జున్, డేగల ఉపేందర్, లక్ష్మణ్, సర్పంచులు ,మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపి, ఎమ్మెల్యేలు

**దమ్మపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త:** దమ్మపేట మండలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. పట్వారిగూడెంలో నూతన



పంచాయతీ భవన నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు పాలనా సేవలు మరింత వేగవంతంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు పట్వారిగూడెం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

**దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి సోమవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మీనారాయణ, సుంకి పాక ధర్మ, గోకినపల్లి ప్రభాకర్, మోరంపూడి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటం సందర్భంగా, 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణ మరియు రైతులపై కేసుల ఉపసంహరణపై ఇచ్చిన లిఖితపూర్వక హామీని అమలు చేయకపోవడంపై వీరు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఎన్డీఏ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ఏ హామీలను అమలు చేయలేదనారు. కల్లూరి కిషోర్, పండూరి వీరబాబు, చిరంజీవి, కురసం ముత్యాలరావు, చెన్నారావు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో గ్రీవెన్స్ డే నిర్వహణ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం అందించే ఉద్దేశంతో సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మొత్తం 12. దరఖాస్తులు అందినట్లు ఎంపిడిఓ తెలిపారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకునే విధంగా సూచనలు చేయడం జరిగింది. ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.




## ప్రజావాణికి ప్రజల ఆదరణ కరువు

### అవగాహన లేక ప్రజావాణి వెలవెల

### అధికారులు హాజరు.. ప్రజలు గైర్హాజరు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించటానికి సిద్ధంకాగా తొలి సోమవారమే ప్రజావాణి కార్యక్రమం నిరాశపరిచింది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో రవీంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువైంది.మండల పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమావేశానికి హాజరైనప్పటికీ, తమ సమస్యలను విన్నవించేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో వేదిక వెలవెలబోయింది.ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని తీసుకొచ్చినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమంపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజావాణికి స్పందన లేక వివిధ శాఖల అధికారులు ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.శనివారం స్వాతంత్ర్య దినోత్సవం, ఆదివారం సెలవు దినం కావడంతో వరుస సెలవుల ప్రభావం కూడా ప్రజావాణిపై పడినట్లు తెలుస్తోంది.ఇకనైనా అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజావాణి కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

### మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగించాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, ప్రజల సంక్షేమం కోసం ఆనాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పేద ,మధ్యతరగతి ఆడపిల్లలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటంకాలు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆడపిల్ల ఇంటికి భారం కాదని ఆడబిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని నాడు కెసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం పేద ,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. ఆడబిడ్డల హక్కుల కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## తహశీల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకుల నిరసన

**దమ్మపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. కోట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ఒక మేనమామలా కేసిఆర్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమందికి ఆర్థికంగా సహాయపడ్డారని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేశారని అన్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో ఆడబిడ్డలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తుంటే ఏం చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రమేష్, దారా మల్లిఖార్జునరావు, గాజుబోయిన యేసు బాబు, రావుల శ్రీనివాసరావు, జలగం వాసు, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆపిన కాంగ్రెస్‌పై తాటి ఫైర్

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఎందరో అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల అంటే ఇంటికి భారం కాదని, ఆడబిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని భావించిన నాయకుడు కేసీఆర్ గొప్ప ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందన్నారు. అటువంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం చేయడం దుర్మార్గమని తాటి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందాల్సిన ఆర్థిక చేయూతను నిలిపివేయడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆడబిడ్డల కన్నీళ్లకు కారణం కావద్దని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తి స్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.



# గిరిజనుల సాగులో ఉన్న భూములకు బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి

## భద్రాచలం ఐటిడిఏ పీవో కు వినతిపత్రం

పెనుబల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త



పెనుబల్లి మండల పరిధిలోని గ్రామాలలో గిరిజనులు పోడు సాగు చేసుకుంటున్న వారికి బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని భద్రాచలం ఐటిడిఏ పిఒకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో 10 గ్రామాలలో గిరిజనులు గత 20 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. ఈ భూములలో వ్యవసాయం చేసుకోవడం కొరకు నీటి వసతులు లేక, సరిగా వర్షాలు పడక, వేసిన పంటలు ఎండిపోవడంతో గిరిజన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గిరిజనులకు సబ్సిడీ ద్వారా ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగులో వున్న కొంతమంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వలేదని అన్నారు, వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన రుణాలు పొందలేక పోతున్నారా న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల అధ్యక్షులు గాయం తిరువతిరావు, మండల కమిటీ సభ్యులు రాజీనేని మంగమ్మ, వడ్డే బజారు, కుంజా రాములు, చిలక రమణమ్మ, కుంజా ఈద బాబు, కుంజా నరసమ్మ, పద్మ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




# పలువురిని పరామర్శించిన సండ్ర

కల్లూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో శస్త్ర చికిత్స చేపించుకున్న కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల ప్రముఖ వ్యాపారవేత్త చారు గుండ్ల అచ్యుతరావు, యజ్ఞ నారాయణపురం మాజీ సర్పంచ్ ప్రస్తుత ఉప సర్పంచ్ అయినా రాయి సూర్యనారాయణ లను సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి స్వగృహాలకెళ్ళి పరామర్శింది, ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి, డాక్టర్ల సూచన మేరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కల్లూరు మునిసిపల్ కౌన్సిలర్లు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, మహమ్మద్ ఇస్మాయిల్, దార్ల నరసింహారావు, ఇంతియాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ,మేకల కృష్ణ, జయ బాబు రెడ్డి, షేక్ కమ్లి, కొరకోప్పు ప్రసాద్, చి లంకెట్టి కిరణ్ కుమార్, రాచమల్ల నాగేశ్వరరావు, ఉబ్బన వెంకటరత్నం, కళ్యాణ కిషోర్, కాటేపల్లి రజనీకాంత్, సయ్యద్ రావుఫ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్ట ఆర్లప్ప, బొల్లం వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి రమేష్, సామేలు,రామవరపు ప్రసాద్, చుండూరి శ్రీను, నాగేశ్వరరావు, బానోత్ బాలు, నరేందర్ రెడ్డి, మోర్శ, బుడ్డా, సన్నీ కృష్ణ, వేణు, నవాబ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిరసన దీక్షలను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు

పెనుబల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త

ఈ నెల 18, 19 వ తేదీలలో జరిగే గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిరసన దీక్షలను జయప్రదం చేయాలనిసిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పెనుబల్లి మండల ముఖ్య సమావేశం జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో చలమాల పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 18,19 తారీకుల్లో ఎంపీడీవో కార్యాలయాల ముందు జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత 40 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని, నూతనంగా తీసుకొచ్చిన మల్టీపర్పస్ విధానం వలన కార్మికులు అన్ని పనులు ఒక్కరే చేయవలసి వస్తుందని దీనివల్ల గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు పరచాలని, జీవో నెంబర్ 51 ను సవరణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతినెల ఐదో తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18, 19 తేదీల్లో జరుగుతున్న ఎంపీడీవో కార్యాలయాల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ బాధ్యులు వెంకటేశ్వరరావు, రామారావు, కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు

ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు 17 (ప్రభాతవార్త )



ఖమ్మం జిల్లాలోని ఉన్న అన్ని ప్రైవేట్ హాస్పిటల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు అన్నారు. సోమవారం నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్ మాధవి క్లినిక్, శ్రీనివాస్ నగర్, డాక్టర్ హెల్త్ హోమియోపతి, మిత్ర దయాగ్నస్టిక్ సెంటర్ లను,జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు మరియు సిబ్బంది వివరాలు, రోగుల రికార్డులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఔషధాల నిల్వ, ల్యాబొరేటరీ మరియు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు.హాస్పిటల్లో క్లినికల్ ఇష్టబ్లిషమెంట్స్ యాక్ట్ మరియు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సూచించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు.ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, దయాగ్నస్టిక్ కేంద్రాలు తదితర వైద్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రోగుల భద్రత మరియు నాణ్యమైన వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

# ప్రజావాణి కి స్పందన

కల్లూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వితంతు ,ఒంటరి, మహిళల పింఛన్లు ,భూ సమస్యలు కల్లూరులో డివిజనల్ న్యాయస్థానం విద్యుత్తు వ్యవసాయం తదితర రంగాలలో ఉన్న సమస్యలపై కల్లూరు రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణి కి స్పందన లభించింది. దీనిలో మొత్తం 26 దరఖాస్తులు అందాయని వాటిని పరిష్కారం కోసం ప్రజావాణి పోర్టల్లో అనుసంధానం చేయడం జరిగిందని తదుపరి దరఖాస్తులు అన్ని సంబంధిత శాఖల అధికారులకు అందించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మేశ్వర రావు కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి లతోపాటు ఎంపీవో సురేష్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కొందరు అధికారులు సమయపాలనతో హాజరై నా మరికొందరు ఆలస్యంగా అధికారులు హాజరైనారు .దీనిలో పలు శాఖల అధికారులు దీనిపై అంతర్జాలంతోనే కాలం గడిపారు. మరికొందరు అధికారులు అసలు అధికారులు రాకుండా కిందిస్థాయి అధికారులు హాజరైనారు. సమయపాలనతో హాజరు కావాలని ఎంపీడీవో చంద్రశేఖర్ పలు శాఖల అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు .అయినా కూడా ఆలస్యంగా హాజరైనారు దీనిపై పెట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆలస్యంగా వస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజా సేవలో చెరగని ముద్ర వేసిన నాయకుడు

## కంచర్ల చంద్రశేఖరరావు 75వ జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 17 ప్రభాతవార్త:



సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలతో మమేకమై, నిరాడంబరంగా, నిబద్ధతతో సేవలందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరావు గారి 75వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించను న్నారు. రాజకీయాల్లో సీనియర్గా, ప్రజా సమస్యలపై లోతైన అవగాహన కలిగిన నాయకుడిగా ఆయనకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉంది. వివిధ హోదాల్లో పనిచేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న చంద్రశేఖరరావు గారు అభిమానులు, అనుచరులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఆయన సేవలు, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం.ఈ సందర్భంగా ఆగష్టు 18, మంగళవారం సాయంత్రం కొత్తగూడెం క్లబ్లో 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వేడుకలకు పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు హాజరై చంద్రశేఖరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయనున్నారు.

# ఎన్.ఎస్.పి వాటర్ ఫిల్టర్ వద్ద మున్సిపల్ చైర్మన్ పరిశీలన



కల్లూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త

భవిష్యత్తులో మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశ్యంతో, ఎన్.ఎస్.పి వాటర్ ఫిల్టర్ వద్ద ఉన్న పైపులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో, సిబ్బందితో ముందు ముందు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో శీలం కోటేశ్వర కృష్ణారెడ్డి (వైస్ చైర్మన్), యూస శ్రీకాంత్ (పొంగులేటి యూత్ నాయకులు), రవికుమార్ (జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు), ఉపేంద్ర, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీకి శాశ్విత పరిష్కారం: ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో ఎంపీడీవో

**కూసుమంచి, ఆగష్టు 16(ప్రభాతవార్త )**

ప్రజావాణిలో దరఖాస్తు చేసిన ప్రతి అర్జీకి శాశ్వతమైన పరిష్కారం చూపించ పడుతుందని ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్, తహసిల్దార్ డి సైదులు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలని సూచించిన మేరకు సోమవారం కూసుమంచి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటైన ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ



కార్యక్రమంలో రెవెన్యూ కు సంబంధించి తొమ్మిది దరఖాస్తులు అందాయని, పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి మూడు, విద్యా శాఖకు సంబంధించి రెండు దరఖాస్తులు హౌసింగ్ సంబంధించి ఒక దరఖాస్తు మొత్తం 15 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్జీదారునికి వెంటనే రసీదు అందజేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారుల సమక్షంలో పరిష్కారానికి చొరవ తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 19 విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారని, హాజరుకాని సంబంధిత శాఖల అధికారులపై జిల్లా ఉన్నతాధికారుల సూచన మేరకు శాఖా పరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి

**నేలకొండపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త:**

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా ప్రభలుతున్న విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఐ యమ్ ల్ మాస్ లైన్ (ప్రజాపందా ) పాలేరు డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ యమ్ ల్ మాస్ లైన్ (ప్రజాపందా ) పాలేరు డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో




గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా పరిపాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాలలో పారిశ్నుధ్య, త్రాగునీరు, వెద్యం కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని అన్నారు. గ్రామాలలో విష జ్వరాలు ప్రబలకుండా అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, దోమలను నిర్ములించాలని, ప్రజలను డెంగ్యూ, టైపాయిడ్, మలేరియా వంటి విష జ్వరాల నుండి ప్రజల ఆరోగ్యమును కాపాడాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి కూసుమంచి రోడ్డులో ఉన్న త్రాగునిటీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యమ్ ల్ మాస్ లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయుకులు పెద్దపాక వెంకన్న, ఎస్.డి షకీలా, పెరుమాళ్ళ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై విశ్వాసం కోల్పోతున్న కల్లుగీత కార్మికుల పెన్షన్ దారులు

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త**

మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన రంగాపురం సత్యం వయస్సు 70 సంవత్సరాలు గతంలో ఇతను 20 సంవత్సరాలనుండి కళ్ళు గీత కార్మికుడిగా జీవనం కొనసాగిస్తూ వయసు మీద బాధపడడంతో మోకాలు నడవనీయక ప్రస్తుతం ఇంటికే పరిమితమయ్యాడు ఇతనికి కల్లుగీత కార్మికుల సంఘంలో సభ్యత్వం కూడా ఉంది అదేవిధంగా ఇతని పేరు మీద ఒక ఎకరం భూమి మాత్రమే ఉంది అన్ని అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్ తో గత నాలుగు సంవత్సరాల నుండి ఎంపీడీవో ఆఫీసుకు వెళ్తూ పెన్షన్ కొరకు దరఖాస్తు పెట్టుకుంటూనే ఉన్నాడు అయినా దరఖాస్తు చేసిన దాంట్లో ఇతని పేరు మాత్రం రావడం లేదు. నా పేరు ఎందుకు రావటం లేదు అని తేది 02/07/2026న అతని కుమారుడు ఆఫీస్కి వెళ్లి సంబంధిత అధికారులను అడగగా




వారు పొంతనలేని సమాధానం చెబుతున్నారు మా నాన్న పెన్షన్ దరఖాస్తు ఎందుకు రిజెక్ట్ చేశారు అని ఆర్టిఐ దరఖాస్తు చేయగా వచ్చిన సమాధానం మీరు అప్లై చేసినప్పుడు సంబంధిత అధికారి చనిపోయారని సమాధానం చూసి బాధితుడు అతని కుమారుడు నివ్వరపోయినారు బాధితుడు. అప్పుడు దరఖాస్తు తీసుకున్న ఉద్యోగి విధినిర్వాహణ లో మరణించినందున ఆయన చార్జి ఇవ్వలేదు కాబట్టి మా దగ్గర సమాచారం లేదని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది. తెలియపరిచారని ఇలాంటి అధికారులపై కలెక్టర్ స్పందించి తగిన చర్య తీసుకోవాలని ఒక ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే నాలుగు సంవత్సరాలైనా ఆయన స్థానంలో కొత్త ఉద్యోగి రాడా?. అలాగే నా దరఖాస్తు ఎందుకు తిరస్కరించారు? అని నాకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలంటూ సోమవారం తిరుమలాయపాలెం మండలంలో జరిగిన ప్రజావాణిలో ఆవేదనతో అధికారులను నిలదీసిన బాధితుడు, ఇకనైనా ఎన్నో సంవత్సరాలగా తాళ్లు ఎక్కి జీవనం కొనసాగించిన నాకు అన్ని అర్హతలు ఉన్నా పలుమార్లు నా యొక్క పెన్షన్ దరఖాస్తును తిరస్కరించడం భావ్యం కాదని ఇకనైనా అధికారులు అలసత్వం వీడి నాలాంటి పేదవాడికి న్యాయం చేకూర్చాలని అలాగే నాలాంటి నిరుపేదలు ఇంకా ఎంతోమంది ఉన్నారని వారికి కూడా న్యాయం చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని ఆవేదనతో దరఖాస్తు చేసుకున్న రంగాపురం సత్యం.

## జర్నలిస్టులకు ఇండ్లు ఇంటి స్థలాలను ఇవ్వాలి

**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాలను ఇవ్వాలని కామేపల్లి జర్నలిస్టులు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో లు తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు,ఎంపీడీవో ధరావత్ సోంలాల్ లకు విన్నవించారు.దాదాపు 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ప్రభుత్వం ఇండ్లు ఇంటి స్థలాలను ఇవ్వకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజాపాలన ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించి జర్నలిస్టులకు అవసరమైన ఇంటి స్థలాలను, పక్కా ఇళ్లను తక్షణమే మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం స్వీకరించిన తాసిల్దార్ కె వి శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ధరావత్ సోంలాల్ స్పందించి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు తెల్లబోయిన రాము, గౌరవ సలహాదారులు కోటగిరి రాము, చినుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను సత్వర మే పరిష్కరించేందుకే ప్రజావాణి ప్రజా నిర్వహిస్తుం దని ఎంపీడీవో ధరావత్ సోంలాల్,తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు, ఎం పి ఓ వి ఎస్ శాస్త్రి అన్నారు. సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి నాలుగు దరఖాస్తులు స్వీకరించారు.వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ, అధికారుల హాజరు తదితర అంశాలను రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమ, డాక్టర్ శ్రీదేవి, ట్రాన్స్ కో ఏఈ ఎన్. శ్రీనివాసులు, ఏఈలు బండి సతీష్ కుమార్, ధరావత్ బాలాజీ, పి ఆర్ ఏ ఈ కేశవరావు, హెచ్ఎం బి.రఘునాథ్, ముచ్చర్ల హాస్టల్ వార్డెన్ సిహెచ్ కృష్ణ, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ పాపారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.




## ఆస్థి అనుభవిస్తూ, అన్నం పెట్టకుండా బయటకు గెంటేశారు



**నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

తన కుటుంబ సభ్యులు ఆస్తిని అనుభవిస్తూ అన్నం పెట్టకుండా,ఇంటి నుంచి బయటకు గెంటేశారని ఓ వృద్ధురాలు అధికారులకు విన్నవించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలు సమస్యలపై వినతి పత్రాలను అందించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య అధ్యక్షతన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. చెన్నారం గ్రామానికి చెందిన సీతమ్మ అనే వృద్ధురాలు తనకున్న రెండు ఎకరాలను స్వాధీనం చేసుకుని, తనకు అన్నం కూడ పెట్టకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టారని ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. కోనాయిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితాకుమారి పేరెంట్స్ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ప్రశ్నించిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరించటమే కాకుండా విద్యార్థుల పై చెయ్యి చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. గ్రామంలో జరిగే పంక్షన్ లకు విద్యార్థులను బోజనాలకు తీసుకెళ్తున్నారని వారు చెప్పారు. విద్యార్థులకు చదువు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించటంతో పాటు, నిత్యం సెలవులు పెడుతున్నారని, విద్య పట్ల నిర్లక్ష్యంగా చూపే ఉపాధ్యాయురాలను మార్చకుంటే తమ పిల్లలను బడికి పంపకుండా తాము ప్రవేట్ స్కూళ్లకు పంపుతామని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన విద్యార్థుల పేరెంట్స్ బొడ్డు ప్రమీలా, ఉపేందర్, చెరుకుపల్లి రాజేష్ తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రయ్యకు ఘన సన్మానం

**నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్యను సోమవారం పలువురు రాజకీయ పార్టీల



నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో యం.యర్రయ్యకు శాలువా కప్పి, కేక్ కట్ చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాయకులు సుల్తాన్, వీరబాబు, కడియాల నరేష్, కొండమీది వెంకన్న, సోమనబోయిన సాయినవీన్, షేక్ లాల్ పాషా, గడిపల్లి నవీన్ ,బచ్చలకూరి వీరబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎంపీడీవో యం.యర్రయ్యను నేలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాయపూడి రామారావు, దుద్దెల పవన్, కొత్త కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా-2026 ప్రచురణ

**జిల్లాలోని 1,127 పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ**

**ఓటర్లు తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలి**

**సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, ఆగష్టు 17 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా-2026ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అంకిత్ సోమవారం విడుదల చేశారు. జిల్లాలోని మొత్తం 1,127 పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు) కార్యాలయాల పరిధిలో కూడా ముసాయిదా ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 27 మండలాలు ఉన్నాయని, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 8,63,413 మంది జనరల్ ఎలక్టర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. వీరిలో 4,19,558 మంది పురుషులు, 4,43,805 మంది మహిళలు, 50 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. అదేవిధంగా 28 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 723 మంది సర్వీస్ ఓటర్లు నమోదై ఉన్నారని, అన్ని కేటగిరీలను కలిపి జిల్లాలో మొత్తం 8,64,164 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 110 పినపాక (ఎస్టీ) నియోజకవర్గంలో 1,74,854 మంది జనరల్ ఎలక్టర్లు, 2 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 197 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 111ఇల్లెందు (ఎస్టీ) నియోజకవర్గంలో 1,94,860 మంది జనరల్ ఎలక్టర్లు, 4 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 274 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 117కొత్తగూడెం నియోజకవర్గంలో 2,15,639 మంది జనరల్ ఎలక్టర్లు, 14 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 152 మంది సర్వీస్ ఓటర్లు, 118అశ్వారావుపేట (ఎస్టీ) నియోజకవర్గంలో 1,44,770 మంది జనరల్ ఎలక్టర్లు, 6 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. 119భద్రాచలం (ఎస్టీ) నియోజకవర్గంలో 1,33,290 మంది జనరల్ ఎలక్టర్లు, 2 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్లు, 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఓటరు పేరు జాబితాలో లేకపోవడం, ఓటరు వివరాల్లో ఏదైనా తప్పు లేదా పొరపాటు ఉండటం, అర్హత లేని వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో నమోదై ఉండటం వంటి అంశాలను గుర్తించినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 17.08.2026 నుంచి 16.09.2026 వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులో సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ అధికారులకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేయవచ్చని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేరు చేర్పు, తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి అవసరమైన దరఖాస్తులను సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ/బీఎల్ఓ లను సంప్రదించి సమర్పించాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు లేకపోవడం, ఓటరు వివరాల్లో ఏదైనా తప్పు ఉండటం లేదా అర్హత లేని వ్యక్తి పేరు నమోదై ఉండటం వంటి అంశాలపై ప్రజలు నిర్ణీత గడువులో అభ్యంతరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు అవసరమైన సహాయం కోసం సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ/బీఎల్ఓ లను సంప్రదించవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఓటర్ల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమర్పించాలని ఆయన కోరారు.



# సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల

**మూడో నుంచి నాలుగో పంప్‌హౌస్ మధ్య 532 ఎకరాల భూ సేకరణకు నిధులు**

**ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు గోదావరి జలాలు**

**పనులు వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం**

**ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కు తుమ్మల ధన్యవాదాలు**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త**

సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్ పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మూడు మండలాలు సస్యశ్యామలం కానున్నాయి. మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ మధ్య అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.45 కోట్లు విడుదల చేసింది. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పరిధిలో మొత్తం 532 ఎకరాల భూమి సేకరణకు ఈ నిధులను వినియోగించనున్నారు. గురువారం నాడు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి, దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి మండలాల పరిధిలో 532 ఎకరాల భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ రోజు నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి మండలాల్లోని భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు నీరు అందించేలా పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 1.50 లక్షల ఎకరాలకు సాగునీరుసీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి తదితర మండలాలకు గోదావరి జలాలు చేరనున్నాయి. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దీనివల్ల ఇప్పటివరకు వర్షాధార పంటలనున సాగు చేస్తున్న రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయాల్లో సీతారామ ప్రాజెక్టు జలాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలుసత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భూసేకరణ, పైప్‌లైన్, పంప్‌హౌస్ తదితర పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు ఆయకట్టుకు చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.



# ఆగస్టు 19న దిశ సమావేశం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**

**కలెక్టరేట్( ప్రభాతవార్త) ఆగస్టు17**

ఈ నెల 19న బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 19న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

# అలియాస్ పేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ

**నెల రోజుల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం**

**కార్మికుల వారసుల దీక్షల విరమణ**

**సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం**

**డిస్మిస్డ్ కార్మికులనూ మానవతా దృక్పథంతో చూడాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో మారుపేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించేందుకు యాజమాన్యం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ నిర్ణయంతో కార్మికుల వారసులకు న్యాయం జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట అలియాస్ పేర్ల బాధితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలను సోమవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి పర్సనల్ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ బాధితులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూర్వం కార్మికులు దొరకని రోజుల్లో ఉద్యోగాల్లో చేరినప్పుడు పేర్లలో తప్పులు దొర్లాయని, దీనివల్ల నేడు వారి పిల్లలకు ఉద్యోగాలు రాక తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారన్నారు. తప్పుడు పేర్లు ఉన్నాయని సింగరేణి విజిలెన్సు విభాగం విచారణపేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విజిలెన్సు విచారణలో ఉండటంతో వారసులకు యాజమాన్యం ఉద్యోగాలు ఇవ్వడంలేదన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కోల్ బెల్ట్ ఎమ్మెల్యేల సమావేశంలో యాజమాన్యంతో చర్చించామని తెలిపారు. ఫలితంగా ముగ్గురు యాజమాన్య ప్రతినిధులు, ఇద్దరు ఏఐటీయూసీ, ఒకరు ఐఎన్‌టీయూసీ ప్రతిని ధులతో కూడిన ఆరుగురు సభ్యుల కమిటీని యాజమాన్యం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ నెల రోజుల్లో సమస్యను అధ్యయనం చేసి పరిష్కార మార్గాన్ని చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే గతంలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల సమస్యను కూడా యాజ మాన్యం మానవతా దృక్పథంతో పరిశీలించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, యూనియన్ నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, శేషయ్య, రమణమూర్తి, గట్టయ్య, కిష్టాఫర్, సందెబోయిన శ్రీనివాస్, మాతంగి లింగయ్య, బండారి మల్లయ్య, నర్సయ్య, కార్మికుల వారసులు లక్ష్మ శ్రావణ్, ధనాల రాజేందర్, జె రాజేందర్, డిష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జలసిరి..ప్రతి నీటి బొట్టూ భవిష్యత్తుకు భరోసా

**జలసిరితో జలకళ..**

**తెలంగాణ పల్లెల్లో కొత్త ఆశలు.**

**సాగునీటి భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు.**

**వర్షపు నీటి సంరక్షణకు పత్యేక కార్యాచరణ**

**భూగర్భ జలాల పెంపు.**

**.సాగునీటి వనరుల అభివృద్ధి..**

**గ్రామీణ ఉపాధికి ఊతం.**

ఏన్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన..“జలసిరి“ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో నీటి వనరుల అభివృద్ధి..సా గునీటి విస్తరణ.. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది.వాతావరణ మార్పులు..వర్షపాతం హెచ్చు తగ్గు లు..భూగర్భ జలాలు అడుగంటుతున్న పరిస్థితుల నేపథ్యంలో..తెలంగాణ ప్రభుత్వం నీటి సంరక్షణకు పెద్దపీట వే స్తోంది.ఇందులో భాగంగా.. “తెలంగాణ జలసిరి”కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టింది.వర్షంగా కురిసే ప్రతి నీటి బొట్టును..ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడం..భవిష్యత్‌లో నీటి కొరతను ఎదుర్కొనేలా గ్రామాలను సిద్ధం చే యడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.బొట్టు బొట్టుగా జలసంరక్షణ..తెలంగాణ జలసిరి కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకుంది.ముఖ్యంగా ఇంటికో ఇంకుడు గుంత..పొలానికో పంటకుంట..ఊరికో నీటి కుంట ఏర్పా టు చేయడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోనున్నారు.తద్వారా వర్షపు నీరు వృథాగా వెళ్లిపోకుండా భూగర్భ జలాల రీఛార్జికి ఉపయోగపడుతుంది.భూగర్భ జలాల పెంపే ప్రధాన లక్ష్యం..జలసిరి కార్యక్రమంలో భూగర్భ జలాల సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వడం కీలక అంశంగా మారింది.వర్షపు నీ టిని భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా..భూగర్భ జలమట్టాలు పెరిగే



అవకాశం ఉంటుంది.సమయానికి సాగునీరు అందితే రైతులు పెట్టుబడి పెట్టేందుకు..అధిక దిగుబడులు సాధించేందుకు మరింత ధైర్యం పొందుతా రు.ఈ నేపథ్యంలో జలసిరి కార్యక్రమం వ్యవసాయ రంగానికి కీలకంగా మారే అవకాశముంది.వర్షాలు కురిసినప్పు డు నీటిని నిల్వ చేయకపోతే కొద్ది కాలానికే నీటి కొరత ఏర్పడే పరిస్థితి నెలకొంటుంది.దీనికి పరిష్కారంగా జలసిరి ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టడం వల్ల భూగర్భ జలాల స్థాయి మెరుగు పడే అవకాశం ఉం ది.బావులు.బోర్లలో నీటి లభ్యత పెరగడంతో రైతులకు సాగునీటి భరోసా కలిగే అవకాశం ఉంటుంది.రైతులకు ప్రయోజనం..భూగర్భ జలాలు పెరిగితే వ్యవసాయానికి నీటి లభ్యత మెరుగుపడుతుంది.పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పా టు రైతులు..వర్షాధార వ్యవసాయంపై మాత్రమే ఆధారపడాల్సి న పరిస్థితి కొంతవరకు తగ్గుతుంది.పంటకుంటలు, నీటి నిల్వ నిర్మాణాలు రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించారు.ఉపాధితో పాటు నీటి భద్రత..జలసిరి కార్యక్రమానికి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని..వీబీజీ రామ్ జీ..(వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్)అనుసంధానించడం మరో కీలక అంశంగా నిలుస్తోంది.నీటి సంరక్షణ పనుల ద్వారా గ్రామీణ కూలీ లకు ఉపాధి లభించడంతో పాటు అదే సమయంలో గ్రామాల్లో శాశ్వత నీటివనరుల అభివృద్ధి జరుగుతుంది.దీంతో “ఉపాధి కల్పనతో పాటు నీటి భద్రత”అనే ద్వంద్వ ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.ప్రజల భాగస్వామ్యమే విజయానికి కీలకం..ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం లేకుండా జలసంరక్షణ



పూర్తిస్థాయిలో సాధ్యం కాదు. జలసిరి వంటి కార్యక్రమాల విజయానికి ప్రభుత్వ చర్యలతో పాటు..ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం..ప్రతి కు టుంబం తమ ఇంటి పరిసరాల్లో వర్షపు నీటిని సంరక్షించడం..రైతులు పొలాల్లో నీటి నిల్వ నిర్మాణాలు ఏర్పాటు చే సుకోవడం..గ్రామస్థులు సామూహిక నీటి వనరులను పరిరక్షించడం ద్వారా జలసిరి లక్ష్యాలు మరింత సమర్థంగా నెరవేరే అవకాశం ఉంది.నీటి వృథాను అరికట్టడం..వర్షపు నీటిని రక్షించడం వంటి అంశాలలో ప్రజలు చైతన్యంతో ముందుకు రావాల్సి న అవసరం ఉంది.ప్రతి చుక్క ఒడిసి పట్టి..భవిష్యత్తుకు జలభద్రత..నీటి వనరుల అభివృద్ధి..సాగునీటి విస్తరణ..భూగర్భ జలాల సంరక్షణ..గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం వంటి అంశాలను..సమన్వయం చేస్తే జలసిరి కార్యక్రమం జలభద్రతకు దోహదపడే అవకాశం ఉంది.“నీరు ఉంటే పంట.. పంట ఉంటే రైతు..రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది“అనే లక్ష్యంతో ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసు కునే దిశగా అడుగులు పడాల్సి న అవసరం ఉంది.భవిష్యత్ తరాలకు నీటి భరోసా..నీరు లేకుండా జీవనం.. వ్యవసాయం..గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగడం సాధ్యం కాదు.అందుకే ప్రస్తుతం కురిసే వర్షపు నీటిని భవిష్యత్ అవసరాల కోసం భద్రపరచుకోవడం అత్యవసరం.ఈ దిశగా తెలంగాణ జలసిరి కా ర్య క్రమం కీలక అడుగుగా నిలవనుంది.“వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసిపడితేనే..భూగర్భ జలాలను పెం చితేనే..రేపటి తెలంగాణకు నీటి భద్రత సాధ్యం.”అనే సందేశంతో జలసిరి ప్రజా ఉద్యమంగా మారితే రాష్ట్రంలోని గ్రామాలు నీటి స్వావలంబన దిశగా ముందుకు సాగే అవకాశం ఉంది.

## నాగారం గ్రామంలో మద్యపాన నిషేధం. పంచాయతీ తీర్మానం

**గ్రామం లో మద్యం అమ్మితే రూ.50 వేలు ఫైన్ మద్యం అమ్మినట్టు తెలిపితే రూ.5వేలు రూపాయల పారితోషకం**

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో మద్యం అమ్మకాలు చేయడానికి నిషేధిస్తూ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం తీర్మానం సోమవారం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధ తీర్మాన కాపీలను మంథని ఎస్సై సందీప్ కుమార్, ఎక్సైజ్ పోలీస్ అధికారులకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి తీర్మాన కాపీని అందజేశారు.



ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు 6 ఉన్నాయని ఈ బెల్ట్ షాపుల వల్ల గ్రామ ప్రజలు, యువత మద్యం మత్తుకు అలవాటై ఆర్థికంగా ఆరోగ్య పరంగా తీవ్ర నష్టాల పాలవుతున్నారని, తాగుడు కు బానిసై తమ కుటుంబాలలో వివిధ గొడవలకు తెగ బడుతున్నారని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో యువత మద్యం మత్తుకు బానిసై భార్యలను తల్లిదండ్రులను కొట్టడం తిట్టడం లాంటి పనులు చేస్తూ యువత పెడదారి పడుతున్నారని ప్రజల విన్నపం మేరకు గ్రామ సభలో మద్యపాన నిషేధంపై గ్రామ ప్రజలందరి సమక్షంలో నిర్ణయం తీసుకొని ఒక తీర్మానం చేయడం జరిగిందన్నారు.గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే రూ.50 వేలు ఫైన్ విధిస్తామని మద్యం అమ్ముతున్నట్టు ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే వారికి రూ. 5 వేలు పారితోషకం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పాలక వర్గ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎరుకల లలిత, వార్డు సభ్యులు బూడిద తిరుపతి, ఎరుకల రాజశేఖర్, దాసరి రవీందర్, బూడిద శ్రీకాంత్, జక్కుల భాగ్యలక్ష్మి తోకల శైలజ, అనసూయ, సత్తమ్మ గ్రామ వివో అధ్యక్షురాలు ఎరుకల జ్యోతి పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధానికి అడుగులు వేస్తున్న మంథని మండలం

**గ్రామాల్లో పెరుగుతున్న చైతన్యం**

**మద్యపానానికి దూరమవుతున్న యువత**

మంథని ప్రభాతవార్త :

మద్యపాన సేవించడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని అదే విధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉండటంతో అందుబాటు లోకి మద్యం దొరకడంతో గ్రామా ల్లోని ప్రజలు బానిసలుగా మారుతున్నారని భావించిన మంథని మండల ప్రజలు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు లతో పాటు మద్యం విక్రయాలు నిలువేయడానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో తొలుత సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో మద్యపాన నిషేధంతో పాటు బెల్టు షాపుల నిషేధాన్ని విధించి దానిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. దుబ్బ పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకున్న మండలంలోని అనేక గ్రామాలు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిషేధాన్ని అమలులోకి తీసుకువచ్చాయి. దుబ్బపెల్లి గ్రామంలో బెల్ట్ షాప్ లు మద్యనిషేధం విధించిన తర్వాత దీన్ని స్ఫూర్తిగా తీసుకొని సూరయ్య పల్లి గ్రామం, ఏక్లాస్పూర్ గ్రామం, మల్లేపల్లి గ్రామం, కాకర్ల పల్లె గ్రామం, కన్నాల గ్రామం బెల్ట్ షాపులు మూసి వేయడానికి మద్య పాన నిషేధానికి గ్రామపంచాయతీలు ప్రజల సమ క్షం లో తీర్మానం చేస్తూ వాటిని అమలు చేస్తున్నా యి. నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి బెల్ట్ షాప్ ల నిషేధంతో పాటు మద్య నిషేధాన్ని విధించాయి.

## ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:



యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి శివారు సుబాబుల్ తోటలో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. గోవింద్రాల గ్రామానికి చెందిన యువకుడు లావుడియా రవికుమార్ (35) అదే గ్రామానికి చెందిన మరో వివాహిత యువతి తో మోటార్ సైకిల్ పై సుబాబుల్ తోటకు వచ్చారని, కొద్దిసేపు తోటలో వారు ఉన్న తరువాత వారి ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుందని తెలిపారు.అనంతరం రవికుమార్ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. అతని ఆత్మహత్యకు అక్రమ సంబంధమే కారణమని తెలిపారు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య లావుడియా సంధ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపారు.

## రామగిరి ఖిల్లా రహదారి వెడల్పుకు తీర్మానం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ - రామగిరి ఖిల్లా రహదారి వెడల్పునకు గ్రామస్తులు తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అధ్యక్షతన గ్రామస భనిర్వహించారు.రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు కొరకు 280 ఎకరాల స్థలం ను ప్రభుత్వం సేకరించింది. ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్షలు ఈ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డు వెడల్పు చేయించాలని, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 19న మహా ధర్నా

**మహాధర్నాను విజయవంతం చేయాలని టీజీపీఈ జాక్ పిలుపు**



**పాల్వంచ, ఆగస్టు 17,ప్రభాత వార్త:**

రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు,ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ విద్యుత్ సౌధా వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టీజీపీఈ జాక్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ మేరకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ల సమస్యలను ఎన్నిసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని, వైటీపీఎస్‌లోని ఏహెచ్‌పీ,సీహెచ్‌ఎఫ్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని,ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.అలాగే 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్ సదుపాయం కల్పించాలని, ఈపీఎఫ్ సీలింగ్‌ను ఎత్తివేయాలని,రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలని,అన్ని కేడర్లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.గత 45 రోజులుగా విద్యుత్ రంగ ఉద్యోగులు, ఇంజనీర్లు,కార్మికులు,ఆర్టిజన్లు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం నుంచి స్పందన రాలేదని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగ భద్రతతో పాటు విద్యుత్ రంగ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే ఈ నెల 19న విద్యుత్ సౌధా వద్ద చేపట్టనున్న మహా ధర్నాలో టీజీ జెన్‌కో,టీజీ ట్రాన్స్‌కో, టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్‌పీడీసీఎల్‌తో పాటు విద్యుత్ రంగానికి చెందిన అన్ని గుర్తింపు పొందిన యూనియన్లు,అసోసియేషన్లు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు,ఆర్టిజన్లు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేటీపీఎస్ టీజీపీఈ జాక్ కన్వీనర్ షేక్ యాస్మిన్,చైర్మన్ కే.రాజేందర్‌తో పాటు జాక్ నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

**ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి పనులను సమన్వయం చేయాలి**

**డిసెంబర్ నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు, ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**దేవాదాయ కమిషనర్ హనుమంతరావు ఆదేశాలు**




**కొత్తగూడెం, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

గోదావరి పుష్కరాల సన్నద్ధతలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని దేవాదాయ కమిషనర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుష్కరాల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ కమిషనర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మంజూరు చేసిన పనులను ఎలాంటి జాప్యం లేకుండా చేపట్టి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, పోలీస్, ఆర్అండ్‌బీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాల వారీగా మంజూరైన పనుల పురోగతి, వివిధ అనుమతులు, ఎదురవుతున్న సమస్యలపై సమీక్షి ంచి, అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి దేవాలయాల అభివృద్ధి, పుష్కర పనులు, పర్యాటక అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల పనులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షి ంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. పనుల పురోగతిని పర్యవేక్షి ంచేందుకు త్వరలో ప్రత్యేక యాప్‌ను రూపొందించనున్నట్లు, ప్రతి వారం పనుల వివరాలను యాప్‌లో అప్‌డేట్ చేయాలని తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి, ఆలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని దేవాదాయ కమిషనర్ సూచించారు. డిసెంబర్ నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులతో పాటు, ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి నాటికి 90 శాతం పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని, పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, డిఆర్ఓ పద్మావతి, సిపిఓ సునీత, దేవస్థానం ఈవో దామోదర్ రావు,డిపిఓ అనూష, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ అధికారులు, పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గూడెంలో ఘనంగా పద్మశాలి వివాహ పరిచయ వేదిక

**దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజన సదుపాయం**

**60 అప్లికేషన్లలో ఆరుగురు మాత్రమే అమ్మాయిలు**




**కొత్తగూడెం, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

వధూవరుల పరిచయ వేదికను తమ కుల బాంధవుల సమక్షంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భజన మందిర్ సెంటర్లోని పద్మశాలి కళ్యాణ మండపంలో కొత్తగూడెం నియోజకవర్గ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దూర ప్రాంతాల నుండి సైతం వధువు వరుడు లకు సంబంధించిన కుటుంబ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. దాదాపు 60 మంది రిజిస్ట్రేషన్లలో ఆరుగురు మాత్రమే మహిళలు ఉండడం విశేషం. ఎన్నో మ్యారేజ్ బ్యూరోలలో ఎంతో మందికి వేలాది రూపాయలు ఖర్చుపెట్టి వివాహ సంబంధాలకు సంబంధించి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఇటువంటి సమయంలో కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పరిచయ వేదిక అందరికీ ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పుట్టా శంకరయ్య, అధ్యక్షులు వేముల ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ మాదాసి మాధవ్, కార్యవర్గ సభ్యులు వేముల మధుకర్, పరిచయవేదిక కన్వీనర్ వేముల సతీష్, పద్మశాలి సంఘ పెద్దలు చిప్ప శ్రీనివాస్, భోగా నారాయణ, జాగీరపు మల్లేష్, పరిమళ యుగంధర్, మాటేటి అశోక్, బిర్రు నరసింహారావు, ఇమంది హరికృష్ణ సుష్మ, ఇమంది కృష్ణవేణి, ఇమంది గణేష్, కస్తూరి సుధాకర్ మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వధూవరులకు సంబంధించిన తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకంతో నైపుణ్యం

**పిఓ ప్రత్యేక శ్రద్ధతో ఐటీడీఏ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ ప్రధానోపాధ్యాయులు జోగరాంబాబు**

**ఆళ్లపల్లి 17ఆగష్టు ప్రభాతవార్త :**




గిరిజన విద్యార్థులలో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించుటకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పాఠశాలలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం సత్ఫలితాలను తీసుకొచ్చిందని దీంతో ఉద్దీపకం 3ను సిద్ధం చేశారని గిరిజన బిడ్డల విద్యాభివృద్ధికి పిఓ బి రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలతో తల్లిదండ్రులకు విద్యార్థులకు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు అన్నారు.సోమవారం మైలారం పాఠశాలలోని విద్యార్థులకు ఉద్దీపకం 3 పంపిణీ చేశారు.భద్రాచలం ప్రాజెక్టు అధికారి పీఓరాహుల బాధ్యతలు తీసుకున్నాక గిరిజన సంక్షేమ పాఠాశాలలో పర్యటించి విద్యార్థులను ప్రశ్నలతో నైపుణ్యాలను అంచనావేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు వెనుకబడినట్లు గుర్తించారు. ఇందుకోసం ఆయన రూపొందిన ప్రణాళికే ఉద్దీపకం. గిరిజన విద్యార్థులలో చదవడం, రాయడం,గణితం,ఇంగ్లిష్, తెలుగు సృజనాత్మక ఆలోచన వంటవి ప్రాథమిక నైపుణ్యాలను బలోపేతం చేయడం, విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే పోటిపరీక్షలకు అవసరమైన సాధన కల్పించి, నవోదయ, గురుకుల, కేంద్రీయ విద్యాలయ, సైనిక్ పాఠశాల వంటి. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం ప్రధాన లక్ష ్యంగా దీనిని రూపొందించారని ఉద్దీపకం1, 2 అమలుతో విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత సమస్యల పరిష్కారం వంటి నైపుణ్యాలలో మెరుగుదల కనిపించింది. ఉపాధ్యాయులకు సులభంగా బోధించేందుకు విద్యార్థులకు ఆసక్తిగా నేర్చుకునేందుకు అనువైన పాఠ్యప్రణాళికలు కార్యకలాపాలు అభ్యాస పద్ధతులు ఇందులో పొందుపరిచారని గిరిజన బిడ్డలు విద్యను అందుపుచ్చుకొని పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలని సంకల్పంతో ప్రాజెక్ట్ అధికారి పిఓ రాహుల్ తీసుకున్న నిర్ణయం విద్యారంగంలో ఒక ఆదర్శ ప్రాణమైనదని అన్నారు. కార్యక్రమంపై తల్లిదండ్రులలో నమ్మకం పెరగడంతో గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల చేరికలు కూడా పెరిగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమార్ రాజా ఎస్ సి ఆర్ పి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ములకలపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న ఒక అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు.ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులకు వంట చేసిన అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల వంట నైపుణ్యాన్ని పరిశీలించేందుకు కుకింగ్ డెమాన్‌స్ట్రేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, వయస్సును 2024 అక్టోబర్ 1 నాటికి పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా ములకలపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీపిఈజేఏసీ ధర్నా

కొత్తగూడెం, ఆగష్టు 17 ప్రభాతవార్త:




విద్యుత్ సంస్థల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీపిఈజేఏసీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్పిడిసిఎల్ ఎస్ఈ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 19న హైదరాబాద్ విద్యుత్ సౌధలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 2026 వేతన సవరణ అమలు చేయాలని, ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ నిబంధనలు వర్తింపజేయాలని, ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్ కు అవకాశం కల్పించాలని, వైటీపీఎస్ బొగ్గు, యాష్ ప్లాంట్ల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, అన్ని కేడర్లలో ప్రమోషన్లు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల పట్ల యాజమాన్యం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగబద్ధంగా మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ చెలికాని మోహనరావు, కన్వీనర్ కె. జీవన్ కుమార్, సెక్రటరీ జనరల్ వి. రాజేష్, జాయింట్ సెక్రటరీ బి. వెంకటరాజు, కో కన్వీనర్ ఎ. రఘురామయ్య, ఎస్ఏఓ శ్రీధర్, డిఈ టెక్ నందయ్య, ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఉదయ్, శివరంజనితో పాటు మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, ఆర్టిజన్లు, కార్మికులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

కొత్తగూడెం లీగల్, ఆగష్టు 17 ప్రభాతవార్త:

జూనియర్ న్యాయవాది తిమ్మిరి నరేందర్ బాబు (68) శనివారం అనారోగ్య కారణాలతో మరణించారు. అయన మృతికి సంతాపంగా సోమవారం న్యాయవాదులు విధులు భహిస్కరించారు. న్యాయవాదుల లైబ్రరీ హాల్ లో సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్ అధ్యకతన సంతాప సభ ను నిర్వహించారు. రెండు నిముషాలు మోనం పాటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. పలువురు న్యాయవాదులు ఆయనతో ఉన్న అనుభందాన్ని గుర్తుచేసుకొన్నారు. ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు, బానోత్ దేవదాస్, న్యాయవాదులు జె.శివరాంప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాదరావు, రమేష్ కుమార్ మక్కాడ్, కే. పుల్లయ్య, భాగం మాధవరావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

### ముత్యాలంపాడు, పాలవాగులో సీసీ రోడ్ల ప్రారంభం

ములకలపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముత్యాలంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించి ప్రజల వినియోగానికి అంకితం చేశారు. అనంతరం పాతగంగారం గ్రామపంచాయతీ పరిధిలోని పాలవాగు ప్రాంతంలో నిర్మించిన సీసీ రోడ్లను కూడా వారు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. తహశీల్దార్ స్వాతి బిందు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏవో అరుణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీరుద్దీన్, ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్, పాతగంగారం సర్పంచ్ సోడె చైతన్య, సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, కాంగ్రెస్ నాయకులు కారం సుధీర్, గాడి తిరుపతిరెడీ, తాండ్ర ప్రభాకరరావు, పెటేటి నరసింహారావు, కొప్పుల రాంబాబు, మడకం చిరుమప్ప, పాలకుర్తి సుమిత్, గుంట్రూ సాయి, సురభి రాజేష్, జానీ, పాలకుర్తి రవి, మీడియం నారాయణ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో పూరిగుడిశా ఉండటానికి వీలు లేదు

### అర్హులు అయిన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### ఇంటి వద్దనే ఇందిరమ్మ ప్రూసిడింగ్ కాఫీ అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే

చంద్రుగొండ ప్రభాతవార్త ..



చంద్రుగొండ మండలం లోనే కాదు నియోజకవర్గంలోనే ఎ గ్రామంలోనూ పూరి గుడిసె ఉంటానికి వీలు లేదు.... అర్హులు అయిన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామంటూ ఎమ్మెల్యే మాట ఇచ్చినట్లుగానే సోమవారం మండలంలో పర్యటనలో భాగంగా వెంకటాయ తండా గ్రామపంచాయతీ వంక నెంబర్ గ్రామంలో నిరుపేదరాలు కుటుంబానికి తమ ఇంట్లోనే కూర్చోబెట్టి స్వయంగా ఎంపీ రామ సహాయము రఘురాం రెడ్డి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా లబ్ధి దారుని కుటుంబానికి ప్రూసిడింగ్ కాపీ అందజేసినారు ఈ సందర్భంగా జారే మాట్లాడుతూ నా నియోజకవర్గంలోనే అర్హులైన అందరికీ 100!! ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష ్యంగా పెట్టుకొని ముందుగా పూరి గుడిసెలను ఎంపిక చేసి వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు త్వరలోనే రేకుల షెడ్లలో ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు ఈ మండలంలోని ఈ గ్రామపంచాయతీలో గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం సమయంలో ఓ గుడిసెను చూసి చలించిపోయి నేను అధికారంలోనికి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాను అని మాటిచ్చాను మాట ఇచ్చినట్లగానే ఇందిరమ్మ ఇళ్ళను వారికి ఇచ్చి ఆ ఇల్లు గృహప్రవేశానికి మమ్మల్ని ఆహ్వానించి మా చేతుల మీదుగా ప్రారంభించడం నాకెంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు ఇకపోతే మండలంలో సుమారు మరో 75 అత్యంత పూరి గుడిసెలను గుర్తించి వాటిని గెజిటెడ్ అధికారులతో సర్వే చేయించి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు అందులోని భాగమే వంక నెంబర్లో పేదరాలు కుటుంబానికి ఇంటి వద్దనే ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాఫీ అందజేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎంపీ రామ సాయము రఘురాం రెడ్డి మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గానికి జారే ఆదినారాయణ లాంటి ఎమ్మెల్యే దొరకడం మీ అందరి అదృష్టం అన్నారు ఎందుకంటే మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గం లో కంటే మీ నియోజకవర్గంలోనే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని తెలిపారు జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే కు ఇవ్వని ప్రాధాన్యత మీ ఎమ్మెల్యేకు మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఇవ్వడంతో మీ నియోజకవర్గాన్ని మీ మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాడని అన్నారు అట్లాంటి ఎమ్మెల్యేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు

## ప్రజావాణిలో అధికారుల గైర్హాజరుపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

### శాఖల వారీగా ఫిర్యాదులు స్వీకరించాలి

ములకలపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొన్ని శాఖల అధికారులు మాత్రమే పాల్గొనడంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ ఎంపీపీ మాట్లా నాగమణి, నాయకులు కొండ్రు సుందర్‌రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణిని కార్యాలయంలోని ఒక గదిలో కాకుండా బయట టెంట్ ఏర్పాటు చేసి నిర్వహించాలని, ప్రతి శాఖకు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేసి ఆయా శాఖల అధికారులు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి ్మ, పథకాలను కొనసాగించాలని కోరుతూ తహసీల్దార్ స్వాతిబిందుకు వినతిపత్రం అందజేశారు. ప్రజావాణికి వివిధ సమస్యలపై మొత్తం 18 దరఖాస్తులు వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ స్వాతిబిందు, ఎలక్ట్రికల్ ఏఈ నరేష్, వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, ఎంఈవో సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సామ్రాజ్యం, జ్ఞానసుందరి, ఎంపీవో రమేష్‌బాబు, హౌసింగ్ ఏఈ శ్రీధర్, బీసీ వెల్ఫేర్ వార్డెన్ శ్రీనివాసరావు , ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సువోర్చల, పశువైద్యాధికారి రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.



## సీతక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

### సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు ఉమర్

ములకలపల్లి ఆగష్టు 17 ప్రభాతవార్త :



గంగసాని అనసూయక్క అలియాస్ సీతక్క ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం పోరాడతామని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తెలిపారు. సోమవారం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ఈసం వెంకన్న అధ్యక్షతన సీతక్క సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్.కే. ఉమర్, మండల కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట కాలం నుంచి గంగసాని వీరయ్య ధర్మన్న అజ్ఞాత దళాల్లో పనిచేశారని తెలిపారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో దళ కమాండర్‌గా పనిచేస్తూ ఆదివాసీల హక్కులు, పోడు భూముల రక్షణ కోసం పోరాడారని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ధర్మన్న ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారని తెలిపారు. ధర్మన్న మృతిచెందిన అనంతరం సీతక్క ధైర్యంగా న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో చివరి వరకు పాల్గొన్నారని నాయకులు గుర్తుచేశారు. భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం సాగిన పోరాటాల్లో ధర్మన్న, సీతక్కల పాత్ర మరువలేనిదని కొనియాడారు. సీతక్కకు విప్లవ జోహార్లు అర్పించిన నాయకులు, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు చంటి, సీతారాములు, వీరస్వామి, రాఘవులు, ఈసం పార్వతి, పద్మ, రమణ, లలిత, ఇంటిక లక్ష్మి ్మ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు**

**నూతి సత్యనారాయణ**

**పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యలను**

**ఖండించిన కాంగ్రెస్ నేతలు**



**ఖమ్మం ఆగస్టు 17, ప్రభాత వార్త:**

ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు అని నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న మచ్చలేని నాయకుడని తుమ్మల నాగేశ్వరరావు పై అసత్య ప్రచారం ఆకాశంలో ఉమ్మి వేసిన చందంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ... ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలానికి గోదావరి జలాలు తీసుకొచ్చారని, వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ స్కూలు చెప్పుకొంటూ పోతే కోకొల్లలని అన్నారు. ఇప్పటికైనా అవాకులు చెవాకులు మాని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అదే విధంగా ప్రజాపాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహచర మంత్రి వర్గ సహచరులతో కలిసి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ పువ్వాడ అజయ్ కుమార్ అరాచకాలు, కబ్జాలకు బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు, శుద్ధపూస మాటలు మనాలని హితవు పలికారు. మీరు మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాబోవు కార్పొరేషన్ ఎన్నికలలో మీకు బుద్ధి చెప్పటానికి ప్రజలు వేసి చూస్తున్నారని అన్నారు. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ నాయకులు అనేక శాఖలను భ్రష్టు పట్టించిన మీరా మా నాయకుల గురించి మాట్లాడేది అని ఎద్దేవా చేశారు, మీరు చేసే ఆరోపణలపై ఆధారాలు ఉంటే వాటికి అనేక ప్లాట్ ఫామ్ లు ఉన్నాయని, ఊసరవెల్లి లాగా పార్టీలు మారిన నీవు మాట్లాడుతున్న మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నారని మీ గాలి నమ్మే పరిస్థితిలో ఖమ్మం ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పువ్వాడ అజయ్ కుమార్ ఏమీ మాట్లాడక పోతే వెనుకబడి పోతానని ప్రజా పాలన గావిస్తున్న ప్రభుత్వం, నాయకులపై అవాకులు, చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కె కె సి అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు గాదె ఝాన్సీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారికి జస్విక శ్రీ అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 17(ప్రభాత వార్త )**



ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్య తో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారికి మున్సిపల్ కమిషనర్ పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్విక శ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్యకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆత్మహత్యపై న్యూ డెమోక్రసీ బహిరంగ విచారణకు సిద్ధం కావాలి

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 17 (ప్రభాత వార్త)**




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పై న్యూ డెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర ప్రధాన నాయకత్వం కేంద్ర కమిటీ కంట్రోల్ కమిషన్ మాజీ చైర్మన్, అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అకాలంగా ఆత్మహత్య చేసుకున్న రెండు సంవత్సరాల తర్వాత 2వ వర్ధంతి సందర్భంగా, ఆత్మహత్యను ఆసరా చేసుకుని, న్యూడెమోక్రసీ నాయకత్వం న్యాయ విచారణ జరిపించాలని పార్టీపై విమర్శలు చేస్తూ మాట్లాడటం తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైఖరిని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య ఘాటుగా విమర్శించారు. సోమవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం లో, జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గుమ్మడి నరసయ్య, సి వై పుల్లయ్య హాజరై మాట్లాడుతూ..ఆగస్టు 16న ఆదివారం ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో రాయల చంద్రశేఖర్ జీవిత సహచరి విమల రాసిన ఒక విప్లవ భగ్న ప్రేమికుడు పుస్తకావిష్కరణ సభను ఏర్పాటు చేసింది, న్యూ డెమోక్రసీ ప్రధాన నాయకత్వం పాల్గొని మా పార్టీ మాసులైన్పై విమర్శలు చేయాలని లక్ష్యంగా చేసుకున్నారన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మ హత్యకు మా పార్టీ బాధ్యత వహించాలని బాధ్యతా రాహిత్యంతో పార్టీ న్యూడెమోక్రసీ నాయకత్వం విమర్శలు చేస్తూ మాట్లాడటం విడ్డురంగా ఉందని వారన్నారు. ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిడి, చివరి దశలో చోటు చేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరం అని మాట్లాడటం అంటే రాయల చంద్రశేఖర్ మృతిని రాజకీయ లబ్ధి కోసం వెంపర్లాడుతున్నట్లుగా ఉందని వారు విమర్శించారు. మాసులైన పార్టీతో చంద్రశేఖర్కు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఆయనను కుంగతీసిన పరిస్థితులు ఉన్నాయని మాట్లాడటం దుర్మార్గమని వారన్నారు. వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టడానికి ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాలని అనడంలో ఆంతర్యం ఏమిటని వారు విమర్శించారు. విమలపై చంద్రశేఖర్ పై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్రలేసే ప్రయత్నాలు జరిగాయని చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. చంద్రశేఖర్ కుటుంబం చివరి రోజులలో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకు రావాల్సిన అవసరం ఉన్నదటంలో, మాసులైన్ పార్టీని దెబ్బతీయటానికి చేస్తున్న ప్రయత్నమేనని అన్నారు. చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని అనడం పచ్చి అబద్ధమని, అలకలు చెందినవారు, అసంతృప్తి వాదులను వారి పంచన చేర్చుకుని, రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరికాదని వారన్నారు. మాస్ లైన్ పార్టీ తన వైఖరిని సమీక్షించుకోవాలని, తమలో ఎలాంటి తప్పు లేకపోతే సభకు పిలిస్తే ఎందుకు రాలేదనటం విచిత్రంగా ఉన్నదని వారన్నారు. రాయల చంద్రశేఖర్ ది ఆత్మహత్య, హత్యయని, వాస్తవాలపై వెలుగులోకి రావాలని, రాయల చంద్రశేఖర్ మృతిని ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయనడంలో పూర్తి అవాస్తవాలు, మాస్ లైన్ పార్టీ ఎదుగుదలను, అభివృద్ధిని చూసి ఓరవలేక చేస్తున్న విమర్శలుగా భావించాలని వారు ప్రజలను కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య, జిరామయ్య, ఆవుల అశోకులు మాట్లాడుతూ, రాజకీయంగా న్యూ డెమోక్రసీ పార్టీ లోపాలను ప్రక్కన పెట్టి మాసులైన్ పార్టీపై బురద జల్లాలని చూడటం సూర్యునిపై ఉమ్మేసినట్లుగా ఉందని, మీ కంట్లో నలుసు పెట్టుకొని మా కంట్లో దూలాలు వెతకటం సరికాదని వారు విమర్శించారు. అందరము న్యూడెమోక్రసీ పార్టీగా ఉన్నప్పుడు రాయల చంద్రశేఖరను ఇల్లందు ప్రాంతానికి రానివ్వకుండా సరిహద్దులు గీశారని, ఆయన మీద కేంద్ర కమిటీకి షికాయతులు రాస్తూ, వేధింపులకు గురి చేసినారని, వారే ఇప్పుడు చంద్రశేఖర్ని వీరుడు, సూరుడని పొగుడుతూ, మాస్ లైన్ పార్టీని బదనామ్ చేయాలని మాట్లాడటం దారుణమని వారన్నారు . దేశంలో, రాష్ట్రంలో ప్రజలనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని పక్కనపెట్టి, పాలకవర్గాల విధానాల మీద పోరాడాల్సిన బాధ్యతను మరచి, మాస్ లైన్ పార్టీపై అనేక అవాకులు, చవాకులు పేలడం న్యూ డెమోక్రసీ నాయకత్వానికి తగినది కాదని వారన్నారు. మాస్ లైన్ పార్టీ మీద గుడ్డి ద్వేషం పెంచుకుని, అతివాద విధానాలను అనుసరిస్తూ, వారే విప్లవ పార్టీ యని ఎదుటివారు విప్లవ పార్టీలు కాదని అతి అంచనాలు వేస్తూ, తప్పుడు వైఖరులు అనుసరించడం ఫలితంగా విప్లవో ద్యమంలో తలలు బొప్పికట్టుకుని, అనేక అనుభవాలు సాధించినా గాని ఇంకా తెలిసి రాకపోవడం అన్యాయమని వారు ఆవేదన చెందారు. ఉమ్మడిగా న్యూడెమోక్రసీ కృషి పార్టీలో ఉన్నప్పుడు ఒంటెద్దు పోకడలు, నిర్మాణ తప్పిదాలు, ఎత్తుగడల లోపాల వలన పార్టీ విస్తరణ జరగలేదని, ఆ లోపాలను ఎదుటివారి మీదకు నెట్టి, వారే అసలు సిసలైన విప్లవోద్యమ నిర్మాతలుగా చలామణీ కావటానికి ప్రయత్నించి విఫలం చెందారని వారు విమర్శించారు. 50 ఏళ్ల విప్లవోద్యమ చరిత్రలో విప్లవ పార్టీలెందుకు ముందుకు పోలేదో, అభివృద్ధి చెందలేదో, నిజాయితీగా సమీక్షించుకోవాలని, తప్పొప్పులను సరిచేసుకొని ముందుకు పోవటానికి మార్గాలేమిటో అన్వేషించాలని, ఆలోచించాలని వారు హితవు పలికారు. 2025 జూలై 16వ తేదీన ఇల్లందులో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభలో కూడా రాయల విమలను వక్తగా ఆహ్వానించామని, రాయల చంద్రశేఖర్ గురించి చాలా పాజిటివ్ గా మాట్లాడినారని, రెండవ వర్ధంతి సభలో ఆమె పార్టీ పైన అనుమానాలను వ్యక్తం చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మహత్యపై పదేపదే రాద్ధాంతం చేస్తున్న మీరు, ఇప్పటికైనా, రాయల చంద్రశేఖర్ ఆత్మహత్యపై విచారణ జరుకుటకు వేములపల్లి వెంకటరామయ్య, పి ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావుఅవునూరి మధులు నిజాయితీ, నిబద్ధత గల మధ్యవర్తిని పెట్టుకుని, విచారణకు రావాలని, మిమ్ములను ఆహ్వానిస్తున్నామని, దానికి మీరు సిద్ధం కావాలని కోరుతున్నామని వారన్నారు. భూమి, భుక్తి విముక్తి కోసం వేలాదిమంది విప్లవ ముద్దుబిడ్డలు బూటకపు ఎన్కౌంటర్లో తమ రక్తాన్ని చిందించి ప్రాణాలర్పించారని, వారి ఆశయాలను సాధించడానికి పార్టీ శ్రేణులు అవిశ్రాంతంగా పోరాడాలని పాలకవర్గాలు అనుసరిస్తున్న దారుణ దమన నీతికి వ్యతిరేకంగా, దృఢంగా నిలబడాలని అదే అమరవీరులైన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్, రాయల సుభాష్ చంద్రబోస్, డి వి కృష్ణ, మాధవన్న, ధర్మన్న, దొరన్న, ఎల్లన్న, కోటన్న, బాటన్న, లింగన్న, రాయల నాగేశ్వరరావు, పొట్ట పల్లి శ్రీశైలం, కాచినపల్లి అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి యని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, కమ్మకొమ్మటి నాగేశ్వరరావు, టి ఝాన్సీ, కె శ్రీనివాస్, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఐఏఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభం

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026-2027 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం కొత్తగూడెం జిల్లా కోర్టులో ప్రారంభమైంది. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, న్యాయవ్యవస్థ స్వతంత్రత, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఐఏఎల్ నిరంతరం కృషి చేస్తోందని ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. ఉదయ భాస్కర్ తెలిపారు. జిల్లాలోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో ఐఏఎల్ లో సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో ఎదురయ్యే సమస్యలపై సమిష్టిగా పోరాడడంతో పాటు, ప్రజలకు సత్వరంగా, సమర్థవంతంగా న్యాయం అందేలా కృషి చేయడం ఐఏఎల్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు. ఐఏఎల్ రాష్ట్ర నాయకులు భాగం మాధవరావు మాట్లాడుతూ, 2026-2027 సంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం పొందాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, రాష్ట్ర నాయకులు పోసాని రాధాకృష్ణమూర్తి, వై. బాబూరావు, జి.వి. హరిప్రసాద్, బండ్ల రాజశేఖర్. మునిగడప వెంకటేశ్వర్లు, లక్కినేని వెంకట దుర్గారావు. ఉప్పు శెట్టి సునీల్. గడిదేసి నాగరాజు. పప్పుల ప్రసాద్. మునుకోటి రాకేష్, జింక మదన్మోహన్, సుధారామారావు, భార్గవ్.. మహిళా న్యాయవాదులు ఇందిరా ప్రియదర్శిని. లీలావతి. ఉమా. రోజా..తదితరులు పాల్గొన్నారు.

## వీకే కోల్ మైన్‌ను పరిశీలించిన డైరెక్టర్ పిపీ

రుద్రంపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:

సింగరేణి డైరెక్టర్ (పి!!పీ) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ ను సందర్శించి గని కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా గనిలో కొనసాగుతున్న కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డైరెక్టర్ పి!!పీ, భద్రతా చర్యలు, సేఫ్టీ ప్రికాషన్స్, బొగ్గు డిస్పాచ్ స్థితి, ఓవర్‌బర్డెన్ రిమూవల్ (ఓబీఆర్) పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గనిలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతూ సేఫ్టీ ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓబీఆర్ పనితీరును మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గని కార్యకలాపాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు చూపాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు భద్రతకు పెద్దపీట వేయాలని డైరెక్టర్ పి!!పీ సూచించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( పీ!!పీ)తో పాటు ఏరియా జనరల్ మేనేజర్ వెంకట రమణ, జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ శ్రీ సాయిబాబు, ఎస్వో టూ జీఎం !! యాక్టింగ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ శ్రీ మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి" సద్వినియోగం చేసుకోండి

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 17)

ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు దుమ్ముగూడెం మండలంలో సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ఈ ప్రజావాణి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్




ఎంపీ ఓ వీరారెడ్డి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ సిడిపిఓ విజయలక్ష్మి మ్ర వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నార.ు

**ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే గృహప్రవేశం**

దుమ్ముగూడెం మండలం లోని కొత్తదంతెనం గ్రామంలో వార్డు మెంబర్ మోతుకూరి లక్ష్మి మ్రదుర్గ నరేష్ ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరుతోందని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు గిరిజన ఎమ్మెల్యేలకు మరో 1500 ఇందిరమ్మ ఇల్లు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు స్థానిక సర్పంచ్ పొడియం సుబ్బారావు పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ హౌసింగ్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి లు మోతుకూరి శ్రీకాంత్ కనుకు ముత్తయ్య యూత్ ఉపాధ్యక్షురాలు బుర్రి లావణ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా శివాజీ కెల్లా శేఖర్ తోటమళ్ళ సుధాకర్, పాయం వెంకటేశ్వర్లు, వీరమాచినేని సునీల్ బొల్లి శేఖర్ కొండపల్లి నరేంద్ర వెంకటకృష్ణ రాయపూడి అనిల్ వందవాసు రాము వరప్రసాద్ అచ్చుతరావు కనుకు గోపాలకృష్ణ పిట్టా పూర్ణయ్య జెట్టి రామకృష్ణ పాల్గొన్నారు

## ఆర్అండ్‌బీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి

**అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి**

**ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండలంలోని ప్రధాన గ్రామాల్లో ఆర్అండ్‌బీ శాఖకు చెందిన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేశారు. మండలంలోని మొరంపల్లి బంజర, లక్ష్మీ మ్రపురం, బూర్గంపహాడ్, సారపాక గ్రామాల్లోని ప్రధాన రహదారులు, బస్టాండ్ ప్రాంతాల్లో ఆర్అండ్‌బీ స్థలాలను ఆక్రమించి పలు కట్టడాలు, దుకాణాలు, షాపులు నిర్మిస్తున్నారని దరఖాస్తులో పేర్కొన్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు, వాహనదారులు, ప్రయాణికులకు ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలోని స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరారు. అక్రమ నిర్మాణాలను తొలగించి బస్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల వద్ద ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన భారతీయ పౌరుడు జక్కిరెడ్డి మల్లారెడ్డి అధికారులకు ఈ మేరకు దరఖాస్తు అందజేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, తక్షణ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని అధికారులు సానుకూలంగా స్పందించినట్లు మల్లారెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఏర్పడకముందే అధికారులు స్పందించి, ఆర్అండ్‌బీ స్థలాల పరిరక్షణకు మరియు అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీ ఆత్మరాముని దేవాలయ భూములు రక్షించండి

**ప్రజావాణి లో ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన దుమ్ముగూడెం గ్రామస్తులు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 17)



దుమ్ముగూడెం మండలం దబ్బనూతుల కొత్తూరు గ్రామాల పరిధిలోని ఉన్న సుమారు 50 ఎకరాల శ్రీ ఆత్మా రామచంద్రస్వామి దేవస్థానం భూమిని వెంటనే సర్వే చేయించి దేవాదాయ శాఖకు అప్పగించాలని దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు దుమ్ముగూడెం గ్రామస్తులు వినతి పత్రం అందించారు టీటీడీ హిందూ ప్రచార పరిషత్ ధర్మచార్య పిలకా నాగేందర్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామస్తులు కెల్లా శేఖర్ గడ్డం బాలాజీ తదితరులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు దుమ్ముగూడెం గ్రామంలో నున్న శ్రీ ఆత్మారామచంద్ర స్వామి వారిదేవస్థానం భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు వెంటనే రెవెన్యూ మరియు దేవాదాయ శాఖ అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించి భూమిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు

## పోలవరం ముంపు జాబితాలో సోంపల్లిని గుర్తించాలి

**కిన్నెరసాని బ్యాక్‌వాటర్‌తో ముంపు ప్రమాదం**

**ఎంపీడీవోకు గ్రామస్తుల వినతి**

**బూర్గంపహాడ్ , ప్రభాతవార్త:** కిన్నెరసాని బ్యాక్‌వాటర్, వరదల కారణంగా సోంపల్లి గ్రామానికి ముంపు ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావిత ప్రాంతాల జాబితాలో సోంపల్లిని కూడా చేర్చి, ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపీడీవో జమలారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే కిన్నెరసాని వరదల ప్రభావంతో గ్రామంలోని వ్యవసాయ భూములు కోతకు గురయ్యాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత గోదావరి నీటిమట్టాల ప్రభావంతో ముంపు ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాన్ని ముంపు ప్రాంతంగా గుర్తించి, శాస్త్రీయంగా సర్వే నిర్వహించి రైతులు, గ్రామస్థుల ఆస్తులను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా యెర్రా కామేష్

### ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్ లు ఏకగ్రీవం

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 17 ప్రభాతవార్త:**



ప్రతీ ఏడాది కొత్తగూడెం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవ సమితి సమావేశం స్థానిక భజన మందిర్ రోడ్డు లో ఉన్న విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వివేకానంద హైస్కూల్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నగర అధ్యక్షులు వందనపు శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది యెర్రా కామేష్, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాది కూడా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా చేస్తామని, ప్రభుత్వ అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాజీ జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కె.వి.రంగకిరణ్, కొదమసింహం పాండురంగ చార్యులు, పలివెల సాంబశివరావు లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి శర్మ, జిల్లా కార్యాలయ ప్రముఖ భాస్కర్ రెడ్డి, విజయలక్ష్మి, వి.ఎచ్.పి కొత్తగూడెం నగర ఉపాధ్యక్షులు ఆగుళ్ల యాకయ్య , కార్యదర్శి నాగుల రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు గోమలాపురం సత్యనారాయణ గారు, ఆగుళ్ల సుజాత గారు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పొన్నెకంటి

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 17 ప్రభాతవార్త:**



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా పొన్నెకంటి జయకుమారి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ మేరకు హైదరాబాదులో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ఛైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ ఛైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీని బలోపేతం చేసి భవిష్యత్తులో రాష్ట్ర కమిషనర్లతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, కొందరికి ఉన్న అపోహలను అవగాహన సదస్సుల ద్వారా తొలగించాలని, కమిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. సమాచార హక్కు చట్టం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ రద్దు కుట్రపై సమరశంఖం

**ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట బిఆర్ఎస్ ధర్నా**

**పథకాలను మరుగున పడేసేందుకు ప్రభుత్వం పథకం**

**లబ్దిదారులకు వెంటనే చెక్కులు విడుదల చేయాలి**

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 17 ప్రభాతవార్త:**



తెలంగాణలోని పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక ఆసరాగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పోరుబాటకు శ్రీకారం చుట్టింది. పథకాలను ఉద్దేశపూర్వకంగానే మరుగున పడేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ సోమవారం కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు సూచనలతో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్య నాయకత్వంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై విరుచుకుపడ్డారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగ బద్ధతపై దాఖలైన పిటిషన్లలో తెలంగాణ హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో, ప్రభుత్వం అనుసరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి పలుమార్లు గడువు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోకపోవడం వెనుక పథకాలను శాశ్వతంగా రద్దు చేసే కుట్ర దాగి ఉందని నేతలు విమర్శించారు. కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ ధర్నాకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కార్పొరేటర్ సాగర్, మాజీ కౌన్సిలర్ తొగరు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, కరాటే శ్రీను, సునీత, మాదాస్ పద్మ, అజీమా, ఈమంది గణేష్, ఎండి. ఖాజా బక్ష్, పూర్ణ, మునీర్, రిజ్వాన్ పాషా, శివ, షమ్మీ, బాబు, జానీ, అక్బర్, పిల్లి కుమార్, హైమద్, బి. శ్రీనివాస్, మనోజ్, వేణు, కనకయ్య, ఖాజా పాషా, అసద్, అమన్, సమీర్, షణ్ముఖ, పాషా, షమ్మీ, సుందర్ పాసి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఈ కార్యదర్శి మాకొద్దు.. వెంటనే బదిలీ చేయండి.!

### ప్రజావాణిలో త్రీ ఇంక్లైన్ పంచాయతీ పాలకవర్గం ఫిర్యాదు

**చుంచుపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని త్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీ పరిపాలనలో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి తీరుకు నిరసనగా సర్పంచ్ ప్రవళిక నాయకత్వంలో పాలకవర్గం మొత్తం ఏకమై సోమవారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేసింది. గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రతి పనిలోనూ నిరోధకంగా మారుతున్న సదరు కార్యదర్శిని తక్షణమే మార్చాలని పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేయడం మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవళిక మాట్లాడుతూ... పంచాయతీ ఖాతాల్లో అభివృద్ధి పనులకు కావలసిన నిధులు తగినంతగా అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ప్రజావసరాలకు వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ద్వారా చేపట్టాల్సిన పారిశుధ్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పన వంటి ప్రతి చిన్న పనిలోనూ కార్యదర్శి తీవ్ర సహాయ నిరాకరణ ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అధికారుల సమన్వయ లోపం మరియు కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో అభివృద్ధి పనులన్నీ పూర్తిగా స్థంభించిపోయాయని మండిపడ్డారు. గ్రామ పరిపాలన సజావుగా సాగాలన్నా, నిలిచిపోయిన అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభం కావాలన్నా త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలని సర్పంచ్ ప్రవళిక, పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

## అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ ఫైర్ నాసిరకం మట్టిని తొలగించాలి

### .. లేకుంటే ప్రజాధనం వృథా సర్పంచ్ లావుడ్య పూర్ణ

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 17 ప్రభాతవార్త:**

ప్రభుత్వం-ప్రజల వద్దకు పాలన నినాదంతో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్లో రహదారి నిర్మాణంలో నాణ్యత లోపాలపై రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్య పూర్ణ అధికారులను నిలదీశారు. రేగళ్ల నుంచి కరకవాగు వరకు ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.10 కోట్లతో చేపడుతున్న బీటీ రహదారి నిర్మాణంలో నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టిని వినియోగిస్తున్నారంటూ ప్రజా దర్బార్లో ఫిర్యాదు చేశారు. రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న షోల్డర్లలో కింద పెద్దఎత్తున చెరువు మట్టి పోసి, పైపైన మాత్రమే ఎర్ర మట్టి వేస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. బేస్నే బలహీనంగా ఉంచి పైపూతతో నాణ్యతను కప్పిపుచ్చితే రహదారి ఎంతకాలం నిలుస్తుందని ప్రశ్నించారు. వర్షాలు కురిసినప్పుడు చెరువు మట్టి కుంగిపోతే రహదారి భద్రత పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. ఈ సమస్యను గతంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా దర్బార్లో స్వయంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ తెలిపారు. అయినప్పటికీ పనుల తీరులో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. "ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారిలో నాణ్యతను ప్రశ్నిస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సరికాదు" అని మండిపడ్డారు. రూ.10 కోట్ల ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే కొద్ది కాలానికే రహదారి దెబ్బతిని మళ్లీ ప్రభుత్వ నిధులతో మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని సర్పంచ్ హెచ్చరించారు. "ప్రజల సొమ్ముతో నిర్మించే రహదారి ప్రజలకు ఉపయోగపడాలి.. కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధంగా పనులు ఉండకూడదు" అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా స్పందించి రేగళ్ల-కరకవాగు రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఉపయోగిస్తున్న మట్టి నాణ్యతను పరీక్షించాలని, నాసిరకం మెటీరియల్ ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని సర్పంచ్ లావుడ్య పూర్ణ ప్రజా దర్బార్ వేదికగా డిమాండ్ చేశారు.



### 23 ఆగస్టు చలో హైదరాబాద్

# టీఎస్సీపిఎస్ఇయూ వాల్ పోస్టర్లు విడుదల

**కొత్తగూడెం లీగల్, ఆగష్టు 17 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు బయట సోమవారం జరిగిన సమావేశంలోటీ ఎస్ సీ పి ఎస్ ఇ యూ ఆధ్వర్యంలో ఈనెల 23న జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ మరియు సన్నాహక సమావేశ కార్యక్రమం భారీ ఎత్తున జరిగింది మరియు జ్యూడిషియల్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీ ఎస్ సీ పి ఎస్ ఇ యూ రాష్ట్ర సెక్రటరీ నాగు నాయక్ గారు మరియు జ్యుడీషియల్ ఉద్యోగుల తరఫునుండి టీ ఎస్ సీ పి ఎస్ ఇ యూ డిస్ట్రిక్ట్ టీమ్ మెంబర్ మజార్ అహ్మద్ జన జాగరణ యాత్ర యొక్క చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామిశెట్టి రమేష్, వైస్ ప్రెసిడెంట్ మీనా కుమారి, సీనియర్ ఉద్యోగులు ప్రమీల, కోటేశ్వరరావు, కవిత, రామ తులసి, సుశీల, మాధవరావు, కృష్ణ, ఉష, తాజోద్దీన్ బాబా, విజయలక్ష్మి, సాయి బాబు, కాల్వ రమేష్ , మరేష్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఈనెల 23న హైదరాబాదులో జరగబోయే టీ ఎస్ సీ పి ఎస్ ఇ యూ చలో హైదరాబాద్ బహిరంగ సభలో అందరూ ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది.